TIMES OF VARTHA (17-08-24)MAA_times of varha main (13-2).qxd 8/17/2024 9:12 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | శనివారం, 17 - ఆగష్టు - 2024 |సంపుటి : 16 |సంచిక : 23 |పేజీలు 08 |వెల : 6/-


# అర్హులందరికీ రుణమాఫీ

- ఏదైనా కారణంతో రాకుంటే కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేయొచ్చు
- ఇందుకోసమే అదనంగా మరో రూ.5 వేల కోట్లు రిజర్వ్ : సీఎం రేవంత్‌రెడ్డి



**న్యూఢిల్లీ :** రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. ఏదైనా కారణంతో రుణమాఫీ కాని రైతుల కోసం కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ కౌంటర్లు ఏర్పాటు చేశామని చెప్పారు. రైతులు అక్కడి అధికారులను సంప్రదించాలని అన్నారు. తమ దగ్గర ఉన్న డేటా ప్రకారం రూ.26 వేల కోట్లు రైతు రుణమాఫీకి అవసరమని, కానీ అర్హులందరినీ దష్టిలో ఉంచుకుని రూ.31 వేల కోట్లకు బడ్జెట్‌లో అప్రూవల్ ఇచ్చామని అన్నారు. అదనంగా రూ.5 వేల కోట్లను కేటాయించినట్లు చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు రైతు రుణమాఫీపై రోడ్డెక్కడానికి బదులు కలెక్టరేట్‌లలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్‌లో రైతులకు రుణమాఫీ చేసేందుకు సంప్రదించాలని సూచిం చారు. ఇందుకోసం అవసరమైతే బీఆర్ఎస్ నేతలు వాలంటీర్లుగా మారాలని హితవు పలికారు. తన మార్క్ కోసం ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేశానన్నారు. రుణమాఫీ ఎట్లా చేస్తరు? కానే కాదని బీఆర్ఎస్ నేతలు విమర్శించిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ ఇచ్చిన మాట ప్రకారం చేసి చూపామన్నారు. ఇప్పుడు విమర్శలు చేస్తోన్న బీఆర్ఎస్ నేతలు ఐదేండ్లలో నాలుగు వాయిదాలలో కూడా రుణమాఫీ పూర్తి చేయలేదని గుర్తు చేశారు. పెట్టుబడులే లక్ష్యంగా తైవాన్ కంపెనీతో భేటీలో భాగంగా ఢిల్లీ వచ్చిన సీఎం శుక్రవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు. రేషన్‌కార్డుకు, రైతు రుణమాఫీకి సంబంధం లేదని చెప్పారు. రూ. 2 లక్షల వరకు ఒక కుటుంబంలో ఎంత మందిపై లోన్లు ఉన్నా మాఫీ చేస్తామన్నారు. దేశంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోలేదన్నారు. మోడీ సర్కార్ అన్ని రాష్ట్రాలకు కలిపి చేస్తే, తాము ఒక్క రాష్ట్రంలోనే చేశామన్నారు. పదేండ్లలో కేసీఆర్ రూ.20 వేల కోట్లు కూడా రుణమాఫీ చేయలేదని గుర్తు చేశారు. ప్రస్తుతం ఏం చేయాలోనని కేసీఆర్ ప్రశాంతంగా ఆలోచిస్తున్నారని

మిగతా 8లో..

# మోగిన మరో నగారా

- హర్యానా, జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల
- హర్యానాలో ఒకే దశలో పోలింగ్
- జమ్మూకాశ్మీర్‌లో మూడు దశల్లో..
- మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ ఎందుకు ఇవ్వలేదు?
- గతంలో హర్యానా, మహారాష్ట్రకు ఒకేసారి ఎన్నికలు



**న్యూఢిల్లీ :** హర్యానా, జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. శుక్రవారం నాడిక్కడ విజ్ఞాన భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్నికల కమిషనర్లు జ్ఞానేష్ కుమార్, సుఖ్బీర్ సింగ్ సంధుతో కలిసి ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. హర్యానా అసెంబ్లీకి ఒకే దశలో ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం 90 స్థానాలకు అక్టోబర్ 1న అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. జమ్మూ కాశ్మీర్‌లో మొత్తం మూడు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 1న జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 90 స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు అక్టోబర్ 4న వెల్లడి అవుతాయి. ఈ సందర్భంగా రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. '2024 లోక్‌సభ ఎన్నికలు ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల ప్రక్రియ. ఆ ఎన్నికలు విజయవంతంగా, శాంతియుతంగా పూర్తయ్యాయి. దేశవ్యాప్తంగా యువత మొదలుకుని వద్ధుల వరకు భారీ సంఖ్యలో తరలివచ్చి ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. ముఖ్యంగా జమ్మూకాశ్మీర్ ఎన్నికల్లో అక్కడి ఓటర్లు ఎంతో చైతన్యం చూపించారు. ఈసారి వారు హింసను పక్కనపెట్టి ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకే మొగ్గు చూపారు' అని అన్నారు. 'జమ్మూ కాశ్మీర్‌లో మొత్తం 90 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. వాటిలో 74 జనరల్, 7- ఎస్సి, 9- ఎస్‌టి స్థానాలు ఉన్నాయి. జమ్మూ కశ్మీర్‌లో మొత్తం 88,66,704 లక్షల మంది (జులై 25 నాటికి) ఓటర్లు ఉన్నారు. అందులో 87,90,870 మంది జనరల్ ఓటర్లు, 75,834 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారు. 69,974 మంది 85 ఏళ్ల దాటిన..వద్ధులు ఉన్నారు. 83,072 మంది దివ్యాంగులు ఉన్నారు. 44.46 లక్షల మంది పురుషులు కాగా, 42.62 లక్షల మంది మహిళా ఓటర్లు. 167 మంది థర్డ్ జండర్ ఓటర్లు ఉన్నారు. ఇక 4,27,813 మంది మొదటి సారి ఓటర్లు, 20.7 లక్షల మంది యువ ఓటర్లు. 11838 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నాం' అని రాజీవ్ కుమార్ వివరించారు. ఓటర్ల తుది జాబితాను 19న అమర్‌నాథ్ యాత్ర ముగిన తరువాత ఆగస్టు 20న ప్రకటించనున్నట్లు తెలిపారు. హర్యానాలో 90 అసెంబ్లీ స్థానాల్లో 17 ఎస్సి స్థానాలున్నాయి. మిగిలిన 73 స్థానాలు జనరల్

మిగతా 8లో..

# ఎంఎల్‌సిలుగా కోదండరామ్, ఆమెర్ ప్రమాణ స్వీకారం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



ఎమ్మెల్సీలుగా టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, జర్నలిస్ట్ అమీర్ అలీఖాన్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకంపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీం కోర్టు స్టే విధిస్తూ తీర్పును వెలువరించింది. దీంతో ఎమ్మెల్సీల నియామకంపై ఎట్టకేలకు వివాదానికి తెరపడింది. ఈ మేరకు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తన ఛాంబర్‌లో వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, విప్ బీర్ల ఐలయ్య యాదవ్, ఎమ్మెల్సీ మహేష్ కూమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకంపై గతంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై తాజాగా సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు హైకోర్టు ఆదేశాలపై స్టే ఉంటుందని జస్టిస్ విక్రంనాథ్, జస్టిస్ ప్రసన్న బాలచంద్ర వరలే ధర్మాసనం స్పష్టం చేసింది. కొత్తగా ఎమ్మెల్సీలను నియమించకుండా అడ్డుకునేలా స్టే విధించాలని పిటిషనర్లు కోరగా అందుకు ధర్మాసనం నిరాకరించింది. కొత్త ఎమ్మెల్సీల నియామకాన్ని అడ్డుకుంటే గవర్నర్, ప్రభుత్వ హక్కులకు భంగం కలిగించనట్లే అవుతోందని, ఖాళీలను భర్తీ చేయడం ప్రభుత్వం కర్తవ్యమని ధర్మాసనం వెల్లడించడంతో కొదండరాం, అలీఖాన్ లైన్‌లకు శాసనమండలి సభ్యులకు ప్రమాణం చేసేందుకు మార్గం సుమగమైంది.

# త్వరలోనే కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం!


- కేసీఆర్‌కు ఏఐసీసీ, కేటీఆర్‌కు పీసీసీ చీఫ్, హరీశ్‌కు మంత్రి, కవితకు ఎంపీ
- కవిత బెయిల్‌తో మాకేం సంబంధం? ఆప్ విలీనంతో సిసోడియాకు
- బెయిలొచ్చిందా? దమ్ముంటే కేసీఆర్‌ను జైలులో పెట్టండి: బండి సంజయ్
- ఆప్ విలీనంతోనే సిసోడియాకు బెయిల్ వచ్చిందా?
- బాధ్యత లేకుండా కోర్టులపై బురద జల్లడం దుర్మార్గం
- దమ్ముంటే అవినీతి కేసుల్లో కేసీఆర్‌ను జైలులో పెట్టండి
- రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి సంజయ్ ధ్వజం



**న్యూఢిల్లీ :** "అతి త్వరలోనే కాంగ్రెసలో బీఆర్ఎస్ విలీనం కానుంది. కేసీఆర్‌కు ఏఐసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్‌కు పీసీసీ చీఫ్, హరీశ్‌రావుకు మంత్రి పదవి ఇవ్వనుంది. తెలంగాణ నుంచి కవితను రాజ్యసభకు పంపినా ఆశ్చర్యం లేదు" అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్ చేసిన కాసేపటికే బండి సంజయ్ ఒక ప్రకటన విడుదల చేశారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం కానుందని, ఒప్పందంలో భాగంగానే కవితకు బెయిల్ రానుందని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. "కవితకు బెయిల్ ఇవ్వాలా? వద్దా? అనేది న్యాయస్థానం పరిధిలోని అంశం. కవిత బెయిల్‌కు, బీజేపీకి ఏం సంబంధం? ఆమ్ ఆద్మీ పార్టీని విలీనం చేసుకుంటేనే మనీష్ సిసోడియాకు బెయిల్ వచ్చిందా? ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతూ రాజకీయ లబ్ధి కోసం గౌరవ న్యాయస్థానాలపై బురద చల్లడం దుర్మార్గం" అని వ్యాఖ్యానించారు. బీజేపీని బదనాం చేసేందుకు కాంగ్రెస్ నేతలు దిగజారి మాట్లాడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎసది ముగిసిన అధ్యాయమని, ప్రజలు ఛీత్కరించిన ఆ పార్టీతో పొత్తు పెట్టుకోవాల్సిన ఖర్మ బీజేపీకి లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎసను విలీనం చేసుకోవాలని కాంగ్రెస్సే తహతహలాడుతోందని, పథకం ప్రకారమే ఆ పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకుంటోందని ఆరోపించారు. గతంలోనూ పొత్తు పెట్టుకొని, మంత్రి పదవులు పంచుకున్న చరిత్ర ఆ రెండు పార్టీలకు ఉందని గుర్తు చేశారు. కాళేశ్వరంలో అవినీతి, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ వంటి కేసుల్లో కేసీఆర్, కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతలను జైలుకు పంపే అవకాశం ఉన్నా, కాంగ్రెస్ కాపాడుతోందని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ తీరు "నువ్వు కొట్టినట్లు చేయ్... నేను ఏడ్చినట్లు చేస్తా" అన్నట్టుగా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే కాళేశ్వరం సహా అనేక అంశాల్లో వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డ కేసీఆర్, కేటీఆర్‌ను జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. కాగా, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా ఢిల్లీలోని ఆయన సమాధి వద్ద బండి సంజయ్ నివాళులర్పించారు. వాజ్‌పేయి జీవితం స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

## రుణమాఫీ పథకం బోగస్ : ఈటల

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రుణమాఫీ పథకాన్ని అమలు చేశామంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించుకో వడంలో అర్థం లేదని, అంతా బోగస్ అని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. రుణమాఫీపై ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాన్ని కాంగ్రెస్ నిలబెట్టుకోలేకయిందని విమర్శించారు. ఇప్పుడు సీఎంవో నుంచి విడుదల చేసిన రుణమాఫీ లబ్ధిదారుల జాబితాను కూడా నమ్మేట్టు లేదన్నారు. రుణమాఫీ పథకాన్ని సమగ్రంగా అమలు చేయకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికీ లక్షలాది మంది రైతులు ఆందోళనతో ఉన్నారని, వారికి తక్షణం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది రైతులకు రుణమాఫీ ఎగ్గొట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. హైడ్రా పేరుతో హైడ్రామా జరుగుతోందని ఈటల దుయ్యబట్టారు. దీనిని తక్షణం ఆపాలని డిమాండ్ చేశారు. ఎఫ్‌టీఎల్‌లో ఉన్న పట్టా భూముల్లో నిర్మాణాలను కూల్చవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## రేవంత్‌పై చీటింగ్ కేసు పెట్టాలి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రుణమాఫీ పేరిట రైతులను మోసగించిన సీఎం రేవంత్‌రెడ్డిపై చీటింగ్ కేసు పెట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. "అసెంబ్లీ ఎన్నికలకు ముందు రూ.40వేల కోట్ల మేర రుణాలను మాఫీ చేస్తామని రేవంత్ ప్రకటించారు. పార్లమెంట్ ఎన్నికలకు వచ్చేసరికే ఆ మొత్తాన్ని రూ.31వేల కోట్లకు తగ్గించారు. ఇప్పుడు మాఫీ పేరిట రైతుల ఖాతాల్లో వేసింది రూ.17,934కోట్లు మాత్రమే.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
17-08-2024


## మార్కండేయ మందిరంలో మహాలక్ష్మి వ్రతం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

నిజామాబాద్ నగరంలోని కోటగల్లి మార్కండేయ మ ంది రంలో శుక్ర వారం వరలక్ష్మి వ్రతం ని ర్వహించారు. ఈ సం దర్భంగా అమ్మవారికి అభిషేకం, సామూహిక కుంకుమార్చన జరిపారు. నగర పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుజ్జేటి వెంకట నర్సయ్య, మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు బల్ల లక్ష్మిబాయి, వాసం జయ, మార్కండేయ మందిరం చైర్మెన్ లక్కవత్రి దేవిదాస్, డైరెక్టర్ జి. సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను తక్కువ చేసి మాట్లాడటం కేటీఆర్ కు సిగ్గుచేటు

### జిల్లాకు కేటీఆర్ వస్తే మహిళలు చెప్పులతో సన్మానిస్తారు

### డిసిసి అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మహిళలను తక్కువ చేసి చూడడం కేటీఆర్ కు సిగ్గుచేటని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. నిన్నటి రోజు మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణ లోని మహిళల పట్ల అగౌరవంగా, వాళ్ళను కించపరుస్తూ ఆర్టీసీ బస్సులో బ్రేక్ డ్యాన్సులు చేస్తారు అని మాట్లాడినందుకు నిరసనగా నిజామాబాద్ నగరంలో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. అంతేకాకుండా మహిళలు చెప్పులతో కేటీఆర్ ను సత్కరించారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ 10 సంవత్సరాలు క్లబ్బులలో గడిపిన కేటీఆర్ కు మహిళలను గౌరవించడం తెలియదని, మహిళల గురించి తప్పుగా మాట్లాడడం సరికాదని ఆయన అన్నారు. ఎక్కువ దూరం బస్సులో ప్రయాణించే మహిళలు వారి ప్రయాణంలో సమయాన్ని వృధా చేయకుండా దారంతో అల్లికలు చేస్తుంటే మహిళల ఆనందాన్ని చూసి తట్టుకోలేని కేటీఆర్ వ్యంగంగా మహిళలపై మాట్లాడుతూ బస్సుల్లో రికార్డింగ్ డ్యాన్సులు చేయాలని వారిపై తప్పుగా మాట్లాడారని, దానికి నిరసనగా మహిళలు కేటీఆర్ కు చెప్పులతో సన్మానం చేయడం జరిగిందని ఆయన అన్నారు. కేటీఆర్ ఎక్కువ సమయం క్లబ్బులలో కేటాయించడం ద్వారా ఆయనకు మహిళలను గౌరవించే పద్ధతి తెలియదని, ఎనిమిది నెలలుగా మహిళలు ఆనందంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని దానివల్ల కాంగ్రెస్ పార్టీ కి మంచి పేరు వచ్చి ఎక్కడ బిఆర్ఎస్ కు చెడ్డ పేరు వస్తుందో అని ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు కేటీఆర్ చేస్తున్నాడని ఆయన అన్నారు. దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని మానాల మోహన్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఉన్న బిఆర్ఎస్ నాయకులకు, ప్రశాంత్ రెడ్డికి కేటీఆర్ మాటలు ఎందుకు వ్యతిరేకించడం లేదని, కేటీఆర్ మాటల్లో తప్పు ఎందుకు కనబడడం లేదని ప్రశ్నించారు. వెంటనే జిల్లాలో ఉన్న టిఆర్ఎస్ నాయకులు జిల్లా మహిళలకు క్షమాపణ చెప్పాలని, అదేవిధంగా కేటీఆర్ ను మహిళ లోకానికి క్షమాపణ చెప్పమని కోరాలని మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు వేణు రాజ్, మాజీ మేయర్ ఆకుల సుజాత, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మఠం రేవతి, మహిళా నాయకులు గాజుల సుజాత, మలైకా బేగం, అపర్ణ, మీనా, సంగెం సాయిలు, గోవర్దన్, ప్రమోద్, సంగుభయి, రెడ్డి, గౌతం, ఆకుల మధు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ ఆర్ ఏ పరిధిలోకి వచ్చే గ్రామాలు, తండాలను చేర్చాలి

### 17% హెచ్ఆర్ఏ ను చెల్లించాలి

### టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ కు వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగర కార్పొరేషన్ సరిహద్దు నుంచి 8 కిలోమీటర్ల పరిధిలో ఉన్న గ్రామాలు, తండాలకు 17శాతం హెచ్ఆర్ఏ అమలు చేసే క్రమంలో గతంలో ఇచ్చిన ఉత్తర్వుల జాబితాలో కొన్ని చేర్చలేదు. వాటిని కూడా జాబితాలో చేర్చాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ కు టీఎస్ యుటిఎఫ్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మాక్లూర్ మండలం లోని ఆమ్రాదు తండా, మదన్ పల్లి తండా, సట్లాపూర్ తండా, గద్వాల్ క్యాంపు, వేణు కిసాన్ నగర్, ఒడ్డెర కాలనీ (మామిడిపల్లి ), జక్రాన్ పల్లి మండలంలోని పుప్పాలపల్లి, డిచ్ పల్లి మండలం లోని వెస్లీ నగర్ లకు 17 శాతం ఇంటి అద్దె అలవెన్స్ చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి. సత్యానంద్, ఓ. రమేష్, జిల్లా ట్రెజరర్ ఎమ్. మల్లేష్, జిల్లా కార్యదర్శులు ఎమ్. జనార్దన్, వి. సాయన్న పాల్గొన్నారు.

## నేడు ఎడపల్లి మండల బంద్ కు హిందువాహిని పిలుపు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

బంగ్లాదేశ్ లోని హిందువులపై జరిగిన మారణహోమంని ఖండిస్తూ అక్కడ ఉన్న హిందూ బంధువులను రక్షించాలని డిమాండ్ చేస్తూ ఎడపల్లి హిందూవాహిని ఆధ్వర్యంలో ఎడపల్లి మండలం బంద్ కి పిలుపు నిచ్చారు. ఈసందర్భంగా హిందువాహిని సభ్యులు ఎడపల్లి ఎస్సైకి వినతిపత్రాన్ని అందజేసారు. ఈబంద్ లో మండల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు కందగట్ల రామచందర్, మల్లెపూల శ్రీనివాస్, రఘు,సాయి,నిశాంత్, తదితరులు ఉన్నారు.

# రుణమాఫీ పేరిట రేవంత్ మోసం

- ఉమ్మడి జిల్లాలో 2 లక్షల మంది రైతులకు దక్కని రుణమాఫీ
- ఉమ్మడి జిల్లాకు కేవలం రూ. 1281 కోట్లే
- 2016 లోనే రూ.1571 కోట్లు మాఫీ చేసిన కేసీఆర్
- హరీష్ రావు తెలంగాణ ఉద్యమ సిపాయి
- పదవులు తృణప్రాయణగా వదిలిన మొనగాడు హరీష్ రావు
- హరీష్ రావును రాజీనామా చేయాలని చెప్పే అర్హత, హక్కు రేవంత్ రెడ్డికి లేదు
- సీమాంధ్రుల మోచేతి నీళ్లు తాగిన ఉద్యమ ద్రోహి రేవంత్
- రుణమాఫీ మోసంపై ఆందోళనలు
- వేల్పూర్ రోడ్ వద్ద జరిగే రైతు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రుణమాఫీ పేరిట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను మోసం చేశారని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. భేషరతుగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఒక్క రైతుకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ మోసంపై ఆందోళన చేస్తామని హెచ్చరించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ తో కలిసి ప్రశాంత్ రెడ్డి మాట్లాడారు. ఎన్నికల్లో గెలిచిన వెంటనే డిసెంబర్ 9న పూర్తిగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి మొదటిసారి రైతులను రేవంత్ రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు. 100 రోజుల్లో రుణమాఫితో పాటు ఇచ్చిన హామీలనన్నిటిని నెరవేరుస్తానని చెప్పి రెండవసారి రైతులను మోసం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మళ్లీ మాట తప్పి పార్లమెంట్ ఎన్నికల్లో ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తానని ఓట్లు దండుకొని మూడోసారి రేవంత్ రెడ్డి మోసం చేశారన్నారు. ఎక్కడికెళ్తే అక్కడ దేవుళ్ళ పై ప్రమాణం చేసి ఎన్నికల్లో గెలిచిన రేవంత్ రెడ్డి దేవుళ్లను కూడా మోసం చేయడం సిగ్గుచేటన్నారు. ఇదిలా ఉండగా ఆగస్టు 15 దాటినప్పటికీ రైతుబంధు ఇవ్వకుండా రుణమాఫీ పేరిట కొంతమంది రైతులకే వర్తింపజేశారని ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడవ విడత రుణమాఫీ రైతుల జాబితా నేటికి రాలేదని ప్రశాంత్ రెడ్డి అన్నారు. దేవుళ్ల మీద ఒట్టు పెట్టి మాట తప్పిన వ్యక్తిని నా జీవితంలో చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎంగా రేవంత్ రెడ్డి దేవుళ్ళ మీద, ప్రజల మీద ఒట్టేసి అబద్ధాలు చెప్తుంటే అబద్దమే ఆత్మహత్య చేసుకుంటుందని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి దేవుళ్ళపై ఒట్టేసినందుకు దేవుళ్ళు శాపం పెడతారేమోనని ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ పాపానికి ప్రజలను శిక్షించవద్దని దేవుళ్లను వేడుకున్నారు. ఇంతటి నీచాతి నీచమైన ముఖ్యమంత్రి దేశంలో ఎవరు లేరన్నారు. రూ. 31 వేల కోట్ల రుణమాఫీ అవసరం ఉండగా కేవలం రూ.17,900 కోట్లు మాత్రమే రుణమాఫీ చేసి చరిత్ర తిరగరాసానని అబద్ధపు మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీతో పాటు ఆరు గ్యారంటీలు, 13 హామీలు వందరోజుల్లో పూర్తిచేస్తే రాజీనామా చేస్తానని హరీష్ రావు సవాల్ చేసిన విషయాన్ని ప్రశాంత్ రెడ్డి గుర్తు చేశారు. రుణమాఫీ పూర్తి చేయకపోగా, హామీలు అటకెక్కగా హరీష్ రావు రాజీనామా ఎట్లా చేస్తారని ప్రశ్నించారు. ఉచిత బస్సు మినహా ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. తాటి చెట్టంత మనిషి హరీష్ రావు ఉద్యమంలో సిపాయిలా కొట్లాడం వల్లే తెలంగాణ వచ్చిందన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లతోపాటు నాలాంటి ఎందరో ఉద్యమం చేస్తేనే తెలంగాణ రాష్ట్రం సాధించామని అన్నారు. అలాంటి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నేడు పదవిలో రేవంత్ రెడ్డి ఉన్న విషయం మర్చిపోవద్దన్నారు. రేవంత్ రెడ్డి కంటే పిట్టలదొర మాటలే నయమని ఎద్దేవా చేశారు. కనీస మానవత్వం లేని కిరాతకుడు రేవంత్ రెడ్డి అని, సంస్కారం లేని అజ్ఞాని అని వేముల ఘాటుగా విమర్శించారు. రేవంత్ రెడ్డి సీమాంధ్ర నాయకుల మోచేతి నీళ్లు తాగిన ఉద్యమ ద్రోహి అని ఎద్దేవా చేశారు.

## ఆసుపత్రిలో వైద్యుల కొరత తీర్చేందుకు కృషి చేస్తున్నాం

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని ఆయన సందర్శించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రభలుతున్నందున రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, కార్యదర్శిల ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి వైద్య, ఆరోగ్య సిబ్బంది తో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. మందుల కొరత లేకుండా మూడు నెలలకు సరిపడా మందులు నిల్వ ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆస్పత్రి పరిసరాలను, డ్రైనేజిలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యుల కొరత తీర్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ శివ శంకర్, వైద్యురాలు సాల్విన, సిబ్బంది ఉన్నారు.

## కేటీఆర్ అహంకార పూరిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మహిళల పట్ల చేసిన అహంకార పూరిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను గౌరవిస్తూ వారికి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందని కొనియాడారు. కానీ కేటీఆర్ అహంకార పూరితంగా వ్యవహరిస్తూ మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తూ డాన్సులు చేస్తున్నారని కించపరుస్తూ మాట్లాడడం సిగ్గుచేటన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే మహిళకు గౌరవంగా ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం ఇవ్వడంతో ఓర్వలేక కేటీఆర్ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పట్టణ మండల అధ్యక్షులు పాషా, నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు దాము, నాయకులు గుండేటి శంకర్, ప్రసాద్,నవీన్ లు ఉన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో గీతన్నల హక్కుల కోసం పోరాడుదాం

### గౌడల సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించాలి..

### రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

అమరవీరుల స్ఫూర్తితో గీతనుల హక్కుల కోసం పోరాడుదామని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో గల హనుమాన్ కమ్యూనిటీ భవనంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు పెద్ది వెంకట్ రాములు అధ్యక్షతన సభ నిర్వహించి, యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్ విచ్చేసి మాట్లాడారు. కల్లుగీత కార్మికుల హక్కుల కొరకు పోరాడి అమరులైన సంఘం నాయకులను యాది చేసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 2నుండి 18వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో నిర్వహిస్తున్నామన్నారు. హత్రాజ్ మామ్లాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి సొసైటీలు ఏర్పాటు చేసుకోవడం, నౌకర్ నామా లాంటి చట్టాలను రద్దు చేయించడం, ఎక్స్ గ్రేషియా, చెట్ల పెంపకానికి భూమి, పెన్షన్ తదితర హక్కులు సాధించిన చరిత్ర కల్లు గీత కార్మిక సంఘానికుందని కొనియాడారు. నాయకత్వం వహించిన బొమ్మగాని ధర్మబిక్షం, యస్ ఆర్ దాట్ల, తొట్ల మల్సూర్, బైరు మల్లయ్య, దేశిని చిన్న మల్లయ్య, వర్దెల్లి బుచ్చి రాములు, పెరుమాళ్ళ జగన్నాథం, బొలగాని పుల్లయ్య, ఘనగాని గౌరయ్య, దూడల నరసయ్య, అంబటి సత్యనారాయణ లాంటి ఎందరో అమరవీరులు ఉన్నారని, వారిని స్మరించుకుంటూ నేటి తరానికి వారి త్యాగాలను గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు, సంబంధిత అధికారులకు ఈ సందర్భంగా విన్నవిస్తామన్నారు. గీత వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని, సేఫ్టి మోకులు వృత్తి చేసేవారందరికి ఉచితంగా ఇవ్వాలని, ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పన ఎక్స్ గ్రేషియా నెల రోజుల లోపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెడికల్ బోర్డు విదానం తొలగించాలన్నారు. వృత్తిలో ఎక్కడ ప్రమాదం జరిగిన వర్తింప జేయాలని, బెల్టు షాపులను పూర్తిగా నిషేదించాలని పేర్కొన్నారు. కల్లులోని పోషకాలను, ఔషద గుణాలను ప్రభుత్వమే ప్రచారం చేసి మార్కెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ ఎలాంటి షరతులు లేకుండా 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి చేయూత పథకం ద్వారా 4వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మికులందరికి వృత్తికి ఉపయోగపడే ద్విచక్ర వాహనాలు అందించాలన్నారు. రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 5 వేల కోట్లు కేటాయించి టాడి కార్పొరేషన్ ని సమర్ధవంతంగా నిర్వహించాలని కోరారు. ప్రతి సొసైటికి చెట్ల పెంపకానికి 5 ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వాలని ఉన్న 560 జివో అమలు చేయాలన్నారు. టిడిపి ప్రభుత్వం హయాంలో ఇచ్చిన 439 సొసైటీల భూములకు పెన్సింగ్ చేయించాలని తెలిపారు. తాటి, ఈత, జీనుగు, ఖర్జూర తదితర కల్లునిచ్చే పొట్టి చెట్లు నాటాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ, గీత సంఘం జిల్లా నాయకులు కోయాడ నర్సింలు గౌడ్, సెపూర్ సాయాగౌడ్, శ్రీరామ్ గౌడ్, రవీందర్ గౌడ్, సదాశివ గౌడ్, ప్రభాకర్ గౌడ్, రామాగౌడ్, నాయకులు పెద్ది వెంకట్ రాములు, సలహాదారులు సభ్యులు చంద్ర విఠల్ గౌడ్, కిష్టా గౌడ్, సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ.గా రాజశేఖర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్సై గా రాజశేఖర్ విధులు నిర్వహించి బదిలీపై బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ కు వచ్చారు. బోధన్ రూరల్ ఠాణాలో ఎస్ఐగా విధులు నిర్వహించిన నాగనాథ్ బదిలీపై వేల్పూర్ మండల పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. ఫిర్యాదుదారులు నిర్భయంగా తమ సమస్యల పరిష్కారం కొరకు నేరుగా తనను సంప్రదించవచ్చని, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

TIMES OF VARTHA (17-08-24)MAA_times of varha main (13-2).qxd 8/17/2024 9:12 AM Page 3



# రజకులపై గ్రామ అభివృద్ధి కమిటీ దౌర్జన్యాలను ఆపాలి

**గ్రామ ప్రజలతో కలవనీయడం లేదు, మాట్లాడితే దండుగ విధిస్తామని బెదిరింపులు**

**విడిసి ఆగడాలపై చర్యలు తీసుకోవాలి**

**న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తాం**

**తమకు న్యాయం చేయాలని జక్రాన్ పల్లి గ్రామ రజకుల డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రజకులపై గ్రామ అభివృద్ధి కమిటీ పాల్పడుతున్న ఆగడాలను దౌర్జన్యాలను ఆపాలని జక్రాన్ పల్లి రజక వర్గానికి చెందిన బాధితులు డిమాండ్ చేశారు. గ్రామ బహిష్కరణ విషయంలో విడిసిలకు ఎలాంటి అధికారాలు లేవని సీపీ ఆదేశాలు జారీ చేసినప్పటికీ జిల్లాలో మాత్రం అరాచకాలు, ఆగడాలు మాత్రం ఆగడం లేదు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న నేటికీ సమాజంలో గ్రామ బహిష్కరణలు ఈ విధంగా జరగడం దేశ స్వాతంత్రానికే తలవంతులు తెచ్చే విధంగా అవమానపాలు చేస్తుంది. జక్రాన్ పల్లి మండలంలో మాత్రం గ్రామ బహిష్కరణ అంటూ రజక కుటుంబాలపై దాడులు చేయటం కల కలం రేపింది. ఈ నేపథ్యంలో బాధ్యత రజకులు నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించి తమ గోడును వినిపించారు. నిజామాబాద్ జిల్లా జాక్రాన్ పల్లి మండల కేంద్రంలో రజక సంఘం కులస్తులపై గ్రామభివృద్ది కమిటీ వారు గత 8 నెలలుగా దూరంగా ఉంచుతున్నారన్నారు. ఇతర సామాజిక వర్గంతో మాట్లాడవద్దని, ఏ పని కి పిలువొద్దని, వారి పనులకు ఎవ్వరూ వెళ్లవద్దని ఆంక్షలు విధిస్తున్నారని వాపోయారు. రజక సంఘం పెద్దలు భూషణ్, జిల్లా అద్యక్షుడు చింతకుంట శంకర్ మాట్లాడుతూ.. 2023 డిసెంబర్ లో రజక సంఘం కమ్యూనిటీ హాల్ కోసం స్థానిక సెక్రటరీ, సర్పంచ్ ముందుండి ముగ్గు పోశారని, శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొన్నారన్నారు. కానీ జక్రాన్ పల్లి వీడీసీ మాత్రం అందుకు విరుద్ధంగా మా పనులు కొనసాగకుండా చేస్తున్నారన్నారు. 1978 నుంచి మా సంఘానికి 15 గుంటలు భూమి ఉందని, గ్రామం ట్యాంక్ కోసం కొంత, ఎలాట్రిషన్ కోసం కొంత ఇవ్వటంతో ప్రస్తుతం 10 గుంటలు మిగిలిందన్నారు. ఈ భూమిలో నుంచి రోడ్డు కోసం ఇవ్వాలని అడుగగా కొంత ఇస్తామని చెప్పినా కావాలని మాపై దౌర్జన్యం చేస్తున్నారన్నారు. ఈ విషయంలో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా గత జూలై 27న 19 మంది వీడీసీ సభ్యులపై నాన్ బెయిలబుల్ కింద కేసు నమోదు అయిందనీ, పోలీసులు నిర్లక్ష్యం వహిస్తూ ఎలాంటి రిమాండ్, అరెస్టు చేయక పోవడంతో ఆగస్టు 14న మళ్ళీ రాత్రి 8 గంటల సమయంలో కొందరు బీడీసీ సభ్యులు రజక సంఘం సభ్యుడైన సురేష్ పై అక్కసుతో దాడి చేశారన్నారు. వెంటనే రాత్రి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా ఎఫ్ ఐ అర్ నమోదు చేసి అరెస్టు చేయటం లేదని ఆరోపించారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మా సంఘం సభ్యులపై సాంఘిక బహిష్కరణ చేశారన్నారు. మాతో ఏ కుల సభ్యులను మాట్లాడవద్దని, మాట్లాడితే జరిమానా విధిస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. కొత్తగా ఏర్పాటైన విడిసి వారు పాత విడిసి కోసం రూ.3 లక్షలు చెల్లించాలని కోరుతున్నారనీ, రూ.10 లక్షలు పరువూ నష్టం కింద ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. గ్రామంలో అన్ని సంఘాలతో పాటు కొనసాగాలంటే తప్పనిసరి చెల్లించాలని అంటున్నారని, రెక్కాడితే గానీ డొక్కాడని పెదవారము అయిన మేము జరిమానా ఎలా చెల్లిస్తామని, జిల్లా అధికారులు, ఎమ్మెల్యే మా సమస్యకు పరిష్కారం చూపాలని కోరారుతున్నమన్నారు. ఇలా ఇప్పటి వరకు ఐదు సార్లు బహిష్కరణ చేశారని, దౌర్జన్యం చేస్తున్న వీడీసీ వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ విషయంపై పోలీస్ కమిషనర్ కు సైతం ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో జగడం సురేష్, మోహన్, అభిమన్యు, భాస్కర్, పద్మ, శ్యామల, సువర్ణ, అంజి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ యువజన కాంగ్రెస్ ఎన్నికలపై అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ



బాన్సువాడ పట్టణ కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐవైసీ యువజన కాంగ్రెస్ ఎన్నికల పై పట్టణం ,బాన్సువాడ మండల యువజన విభాగం నాయకులకు యువకులకు శుక్రవారం అవగాహన కల్పించడం జరిగింది. రైతు బంధు జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ దుద్దాల అంజీ రెడ్డి , బాన్సువాడ సొసైటీ అ ధ్య క్షులు ఏ రువాలా కృష్ణరెడ్డి ,మాజీ ఏఎం సి చైర్మన్ నార్ల సురేష్ గుప్తా , మాజీ ఎం పిపి ఎజాజ్, వహబ్‌లు మాట్లాడుతూ జాతీయ యువజన కాంగ్రెస్ ఎన్నికల ను ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకుని పట్టణంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోనీ 18 -35 ఏళ్ల వయస్సు గల యువతి, యువకులు ఈ యువజన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహించి మన జిల్లా , నియోజక వర్గం, మండల అధ్యక్షులు భారీ మెజారిటీ తో గెలిచెలా సమన్వయంతో పని చేయాలని పిలుపు నిచ్చారు. ఐవైసీ జిల్లా అధ్యక్షులు గాచిట్టే పు మధుసూధన్ రెడ్డి, నియోజక వర్గం అధ్యక్షులుగా సయ్యద్ మన్సూర్ అలి, మండల అధ్యక్షులు గాఅందే రమేష్‌లను ఐవైసీ ఆప్ ద్వారా ఆన్లైన్‌లో ఓటు వేసే విధంగా ప్రోత్సహించి భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, చైర్మన్ జంగం గంగాధర్ , కృష్ణ రెడ్డి, నార్ల సురేష్ ,మాజీ ఎం పి పి ఏజాజ్ , ఖలేఖ్, అసద్ బిన్ మోసిన్, మండల అధ్యక్షులు మోహన్ నాయక్, పట్టణం అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ , పట్టణ కౌన్సిలర్ లు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు, పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

శ్రావణ శుక్రవారం సందర్భంగా ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో పెద్ద ఎత్తున వరలక్ష్మీ వ్రతాలు, సత్యనారాయణ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈమేరకు వరలక్ష్మి వ్రతాన్ని శుక్రవారం మండల వ్యాప్తంగా మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని ఉదయాన్నే నిద్రలేచిన మహిళలు వాకిళ్లను అత్యంత సుందరంగా తీర్చిదిద్ది ముగ్గులతో అలంకరించారు. కొత్త బట్టలు వేసుకొని పీఠంపై కొత్త బట్టలు పరిచి వరలక్ష్మి అమ్మవారి విగ్రహాన్ని, ప్రతిమలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. తమ కుటుంబ సభ్యులు క్షేమంగా ఉండాలని కోరుతూ భక్తి శ్రద్ధలతో వ్రతం ఆచరించారు. సాయంత్రం ముత్తయి దువలను ఇండ్లకు పిలిచి పసుపు కుంకుమ, శెనిగలు, అరటిపండ్లు వాయినాలు ఇచ్చారు

## హెల్మెట్ లేకుంటే భారీ జరిమానాలు.

## ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

సీపీ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు 16 ఆగస్ట్ నుండి ప్రతీ ద్విచక్రవాహన దారులు హెల్మెట్ ను తప్పక ధరించాలని లేనియెడల భారీ జరిమానాలు విధించబడుతాయని ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్, బోధన్ రూరల్ సిఐ నరేష్‌లు అన్నారు. ద్విచక్రవాహన దారులు హెల్మెట్ ధరించాల్సిన అవసరం హెల్మెట్ లేకుంటే తీసుకొనే చర్యలపై ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎడపల్లి పోలీస్ సిబ్బంది సహకారంతో వారు స్పెషల్ డ్రైవ్, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడపల్లి మండల కేంద్రంలో బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై హెల్మెట్ లేకుండా వెళుతున్న వాహనదారుల వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎడపల్లి మండల పరిధిలోని ద్విచక్ర వాహన దారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి, కానిస్టేబుళ్ళు, తదితరులు న్నారు.

## జాన్కంపేట్ లో రుణమాఫీ చెక్కుల పంపిణీ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



జానకంపేట్ సొసైటీలో గతంలో పంట రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ వచ్చిన సందర్భంగా సొసైటీ నుండి తిరిగి కొత్తగా 87 మంది రైతులకు రూ. 32,98,000 పంట రుణాల చెక్కులను శుక్రవారం సొసైటీ చైర్మన్ మిద్దె నరేందర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇట్టి రుణాలను రైతులు వ్యవసాయ పంటలను అభివృద్ధి చేసుకొనుటకు ఉపయోగించుకోవాలని కోరారు. పంట రుణాలు తీసుకున్న రైతులు ప్రతి సంవత్సరానికి అయిన వడ్డీని చెల్లించి సొసైటీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తో పాటు డైరెక్టర్లు , కార్యదర్శి గంగారెడ్డి, రైతులు, సొసైటీ సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తొర్లికొండ జడ్‌పిహెచ్‌ఎస్‌కు రూ.70 వేల క్రీడా సామాగ్రి అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లాలోని తొర్నికొండ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థుల కోసం రూ.70వేల విలువగల క్రీడా సామాగ్రిని అందజేశారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త, విద్యాదాత, క్రీడాదాత ఏనుగు దయానంద రెడ్డి సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ కు సుమారు రూ.70 వేల విలువగల క్రిడా సామాగ్రి అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, జక్రాన్ పల్లి మండల విద్యాధికారి ఎం. శ్రీనివాస్ తెలిపారు. ఈ పరికరాలను పాఠశాల జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులకు అందజేశారు. ఇంతటి క్రీడా సామాగ్రినీ అందజేసిన ఏనుగు దయానంద రెడ్డికి, ఈ కార్యక్రమానికి కీలక పాత్ర పోషించిన ఫిజికల్ డైరెక్టర్ రాజ్ కుమార్, బాల్కొండ పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ యువత, విద్యార్థులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలకు క్రీడ పరికరాలను అందించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ ఈ క్రీడా పరికరాలను సక్రమంగా ఉపయోగించు కొని శారీరకంగా, మానసికంగా అభివృద్ధితో పాటు రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ కనబరచాలన్నారు. ఏనుగు దయానంద రెడ్డి ఆధ్వర్యంలో ఈ పాఠశాలతో పాటు జిల్లాలోని నలుమూలల పలు పాఠశాలలకు ఇంతటి సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సింగారం గంగా జమున, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బోదాస్ వెంకన్న, సభ్యులు సింగారం మనోహర్, మాజీ ఎస్ఎంసి చెర్మెన్ చిక్కాల గంగా నర్సయ్య, గ్రామ యువకులు, ఉపాధ్యాయ బృందం సాయిలు, రామకృష్ణ, డాక్టర్ నరసింహ, గంగాధర్, సునీత, కృష్ణ, మాలతి, ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## భద్రతతో పాటు హక్కులు సాధించే సమయం ఆసన్నమైంది



**ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ కవిత రెడ్డి**

**పశ్చిమబెంగాల్ ఘటనకు నిరసనగా నగరంలో భారీ ర్యాలీ**

**నేడు అత్యవసర వైద్య సేవలు నిలిపివేతకు పిలుపు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మహిళా సమాజానికి భద్రతతో పాటు హక్కులను సాధించే సమయం ఆసన్నమైందని, మహిళలంతా ఇలాంటి అఘాయిత్యాలను ధైర్యంగా ఎదుర్కొంటూ వాటిని అరికట్టేందుకు నడుం బిగించాలని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ కవిత రెడ్డి పిలుపునిచ్చారు. పశ్చిమ బెంగాల్లోని కోల్కతాలో విధుల్లో ఉన్న పీజీ మెడికల్ విద్యార్థిని పై లైంగిక దాడిని నిరసిస్తూ జూనియర్ డాక్టర్ల ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం ధర్నా చౌక్ లో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ కవిత రెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు మానవీయత అంతరించిపోతున్న సందర్భాలు ఎదుర్కోవడం చాలా బాధాకరమన్నారు. 70 ఏళ్ల పండు వృద్ధురాలి నుంచి ఏడాది ప్రాయం ఉన్న పసి బిడ్డలపై మానవ మృగాలు ఈ విధంగా అఘాయిత్యాలకు పాల్పడుతున్న సందర్భాలు ప్రతిరోజు చూడటం బాధాకరమన్నారు. ఇలాంటి వాటిని తిప్పి కొట్టడంలో మహిళ లోకమంతా ముక్తకంఠంతో నినాదించి హక్కులను సాధించాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా శనివారం జిల్లా వ్యాప్తంగా అన్ని విభాగాల అత్యవసర సేవలను నిలిపివేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రతినిధులు డాక్టర్ జలగం తిరుపతిరావు, డాక్టర్ కొట్టురు శ్రీశైలం, జూనియర్ డాక్టర్లు, వైద్య సిబ్బంది మెడికల్ కాలేజ్ విద్యార్థులు, నర్సింగ్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈతరం పిల్లలకు మొబైల్ ఫోన్‌ల వినియోగం నుంచి దూరంగా ఉంచాలి



**వుమన్ ఫుట్బాల్ క్రీడను ప్రోత్సహిస్తున్న కవిత రెడ్డి సేవలు అదృష్టకరం**

**తెలంగాణ రాష్ట్ర ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. పి. ఫాల్గుణ**

**అట్టహాసంగా సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్టేట్ లెవెల్ ఉమెన్ ఫుట్బాల్ టోర్నీ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నేటి రోజుల్లో మొబైల్ ఫోన్ల వినియోగం పెరిగిపోవడంతో ఎన్నో అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని, ఈ విషయాన్ని గుర్తించి ఈ తరం పిల్లలకు మొబైల్ ఫోన్ల నుంచి దూరంగా ఉంచాలని తెలంగాణ రాష్ట్ర ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. పి. ఫాల్గుణ సూచించారు. నిజామాబాద్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన అంతర్ జిల్లాల తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ ఉమెన్ ఫుట్బాల్ చాంపియన్షిప్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వుమెన్ ఫుట్బాల్ క్రీడను ప్రోత్సహించేందుకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కవితా రెడ్డి స్వచ్ఛందంగా ముందుకు రావడం ఫుట్బాల్ క్రీడా రంగానికే అదృష్టంగా భావిస్తున్నామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆడపిల్లలను ఫుట్బాల్ క్రీడలో ప్రోత్సహించేందుకు ఆమె అందిస్తున్న సహకారంతో ఎంతో మంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఆయన తెలిపారు. విధి నిర్వహణలో తమ వంతు సహకారాన్ని అందిస్తూ అందులోని కొంత సమయాన్ని, ఖర్చును వెచ్చిస్తూ వుమెన్ ఫుట్బాల్ ను ప్రోత్సహిస్తున్న డాక్టర్ కవిత అందిస్తున్న సహకారాన్ని ఇక్కడ పాల్గొంటూ శిక్షణ పొందుతున్న క్రీడాకారుణీలు సద్వినియోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. అప్పుడే తాను అందిస్తున్న సహకారానికి తగిన ఫలితం దక్కుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా గత దశాబ్ది క్రితం ఉమెన్ ఫుట్బాల్ క్రీడకు అంత ఆదరణ ఉండేది కాదని, కేర్ ఫుట్బాల్ అకాడమీ కోచ్ నాగరాజు తన స్వయంకృషితో బాలికలను పాఠశాల విద్య స్థాయి నుంచే ఓనమాలు నేర్పించి వారిని తీర్చిదిద్దుతూ ప్రయోజకులుగా చేస్తున్న ఆయన సేవలు వర్ణించలేమన్నారు. అంకిత భావంతో కేవలం ఉమెన్ ఫుట్బాల్ క్రీడపై ఆయన చేస్తున్న కృషిని అభినందించారు. ఈ నేపథ్యంలో తన వద్ద ఫుట్బాల్ క్రీడలో ఓనమాలు నేర్చుకొని శిక్షణ పొందిన గుగులోత్ సౌమ్య ప్రపంచ దేశాలలో రాణించడం నిజామాబాద్ జిల్లా ప్రజలు గర్వించదగ్గ విషయమన్నారు. అలాంటి వేదిక నాగరాజు నుంచే ప్రారంభం కావడం యావత్ తెలంగాణ రాష్ట్ర ఫుట్బాల్ రంగానికే తలమానికమన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఫుట్బాల్ టోర్నీ నిర్వహించేందుకు ముందుకు వచ్చిన నిర్వాహకులు అందరినీ ఆయన అభినందించారు. ఇందులో భాగంగా పాల్గొన్న వివిధ జిల్లాల జట్ల గౌరవ వందనాన్ని ముఖ్య అతిథులు లాంఛనంగా స్వీకరించారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మంథని రాజేందర్ రెడ్డి, డాక్టర్ కవిత రెడ్డి, ప్రముఖ న్యాయవాది మహేందర్ రెడ్డి, నీరజారెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి, జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మీర్ ఫారూఖ్ అలీ, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జావిద్, కేర్ ఫుట్బాల్ అకాడమీ కోచ్ గొట్టిపాటి నాగరాజ్, రెఫరీ హనుమంతు, నిర్వహణ కమిటీ సభ్యులు కనికెర గిరి, నరేష్ యాదవ్, రఘు, తుకారం తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం నూతన కార్యవర్గం



టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ

బాన్సువాడ కురుమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షులుగా ఒగ్గు గంగారాం, ఉపాధ్యక్షులుగా ఉప్పరిగారి సాయిగౌండ, ప్రధాన కార్యదర్శిగా ఎడిగి మల్లయ్య, కోశాధికారిగా పరుగౌండ సాయిలు, కార్యవర్గ సభ్యులు దుర్కి పెద్ద సంగయ్య, కురుమ గంగాధర్, బీర్కూర్ హన్మాండ్లు, కొత్త కురుమ మల్లేష్, గజ్జెల రమేష్, గౌరవ అధ్యక్షులుగా ఉప్పరిగారి బీరుగౌండ, పరుగౌండ గంగారాం, ఉప్పరిగారి నర్సుగౌండను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. సంఘం అభ్యున్నతికి పాటుపడతామని ఈసందర్భంగా నూతన కార్యవర్గం ప్రతినిధులు తెలిపారు. కురుమల కోసం ప్రభుత్వం ద్వారా పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు అందించాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యాధికారులను ఆదేశించారు శుక్రవారం మెదక్ జిల్లా తూప్రాన్ లో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని(సి .ఫ్ .సి ) జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాజువాలిటి, బ్లడ్ బ్యాంక్, ప్రసూతి వార్డు, లేబర్ రూమ్, ప్లేట్ లెట్ మిషన్, ఐసీయు, జనరల్ వార్డు లను పరిశీలించి వైద్య సేవలకు వచ్చిన పలువురితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైరల్ జ్వరాలతో ఆసుపత్రికి వస్తున్న వ్యాధి గ్రస్థులు గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్లు విధులలో అందుబాటులో ఉండాలని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకుని ప్రజలు కాచి చల్లార్చి నీరు తాగడంతో పాటు వ్యక్తిగత శారీరక పరిశుభ్రతపై దృష్టి సారించాలని పరిసరాల పరిశుభ్రతతో పాటు ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను ఉపయోగించాలని చెప్పారు సామాజిక ఆరోగ్య కేంద్రంలో 46 వ్యాధిగ్రస్తులను పరిశీలించగా డెంగ్యూ, మలేరియా జ్వరాలు ఏ ఒక్కరికి లేవని 10 టైఫాయిడ్ కేసులు మాత్రమే కలవని వివరించారు. మెరుగైన వైద్య సేవలు అందించడం కొరకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని చెప్పారు జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖ పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్లో సమన్వయంతో ప్రణాళిక బద్దంగా వ్యవహరించి ప్రజారోగ్య రక్షణ పై పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ రోగుల వివరాలను సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారుల ద్వారా వాట్సఅప్ ఏర్పాటు చేసి మండల అభివృద్ధి అధికారులకు సమాచారం అందించినట్లయితే గ్రామ స్థాయిలో పంచాయతీ సెక్రెటరీ ఆశ, ఏఎన్ఎం, సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా తదుపరి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పరిసరాల పరిశుభ్రత సంతృప్తికరంగా ఉన్నాయని తదుపరి లోటుపాట్లను సరిదిద్దుకోవడం గురించి మండల ప్రత్యేక అధికారుల ద్వారా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు పరిసరాల పరిశుభ్రత నీరు నిల్వ ఉండు ప్రదేశాలను గుర్తించి నీరు నిల్వ లేకుండా చూసి నీరు నిల్వ ఉండు ప్రదేశాలలో శానిటేషన్ లో భాగంగా దోమల లార్వాలను నాశనం చేసేందుకు ఆయిల్ బాల్స్ వదలడంతోపాటు దోమల మందు పిచికారి చేసి తద్వారా వ్యాధులను నిర్మూలనకు చర్యలు తీసుకోవచ్చని చెప్పారు జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉందని రోగులకు ఎటువంటి వ్యాధులు సోకిన సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. డెంగ్యూ, మలేరియా లాంటి ప్రమాదకర జ్వరాల బారిన పడిన రోగులను నిరంతర పర్యవేక్షిస్తూ ప్రత్యేక వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉంటూ కావలసిన మందులను, అందించాలన్నారు విష సర్పాల కాటుకు, కుక్క కాటుకు కావలసిన వాక్సిన్లు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్‌కు హాస్పిటల్ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని వినతి



టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ

బాన్సువాడ ఏహెచ్, ఎం సి హెచ్ హాస్పటల్ విజిట్ కు శుక్రవారం వచ్చిన తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టి వి విపి). కమిషనర్ అజయ్ కుమార్ కి బాన్సువాడ ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్,సెక్యూరిటీ,పేషెంట్ కేర్,కార్మికులకు రావలసిన మూడు నెలలు(మే, జూన్, జూలై) బకాయి వేతనాలు చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ కార్మికులకు మూడు నెలల వేతనాలు చెల్లించకపోవడం వలన ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని, ఇంటి అద్దెలు చెల్లించ లేక, పండుగలను జరుపుకోలేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. కమిషనర్ స్పందించి మూడు నెలల బకాయి వేతనాలు చెల్లించేటట్టుకృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు అని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలోసంతోష్ గౌడ్,సయ్యద్ కమర్అలీ,అనిల్, సుశీల, రాజేశ్వరి, అనిత, కళ్యాణి, గంగారం, తదితరులు, పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు


టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ



శ్రావణమాసం 2వ శుక్రవారం సందర్భాన్ని పురస్కరించుకొనిశ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించడం జరిగింది. ఈ వ్రతం లో 45 మంది మహిళలు వ్రతాన్ని జరుపుకొని వాయినాలు ఇచ్చి పూచ్చుకోవడం జరిగింది. ప్రధాన పీఠపై కొత్వల్ తుకారాం భారతి దంపతులు పూజ ను చేశారు. వీరు గత 35 సంవత్సరాలుగా క్రమం తప్పకుండ పూజ లో పాల్గొంటున్నందు సంతోషించారు. ఈ పూజ కార్యక్రమాన్ని వేణు గోపాల్ పంతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభం ధకారిణి సభ్యులు సత్యనారాయణ , రాములు , ప్రధానచర్యులు నాగిరెడ్డి , ఆచార్యుల బృందం, పోషకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఆదివాసీల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోడ్పడాలి

### హైదరాబాద్ కు ఆదివాసి నాయకుడి పాదయాత్ర



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

రాష్ట్రంలో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి, వారి అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోడ్పాటు అందించాలని ఆదివాసీ నాయకుడు పెందుర్ ధర్ము కోరారు. ఈమేరకు డిమాండ్ చేస్తూ ఆయన మహా పాదయాత్ర చేపట్టగా, పాదయాత్ర శుక్రవారం పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆదివాసీ నాయక్ పోడు సేవా సంఘం నాయకులు ధర్మ కు స్వాగతం పలుకుతూ, శాలువాతో ఘనంగా సన్మానించి, పాదయాత్రకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పెందుర్ ధర్ము మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తిర్యాని మండల కేంద్రం నుండి హైదరాబాద్ లోని సీఎం క్యాంప్ కార్యాలయం వరకు మహాపాద యాత్ర కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసేంతవరకు పోరాటం కొనసాగిస్తానని, ఆయనను కలిసి, ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలు ఆయన దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయక్ పోడు సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్ది భార్గవ్, నాయకులు లౌడం రాజ్ కుమార్, మెషినేని అరుణ్, పల్లె పృథ్వీ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లప్పుడూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి

### ఏరియా జీఎం జి దేవేందర్



టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

సింగరేణి ఉద్యోగులందరూ కలిసి సమిష్టి కృషితో రోజువారీగా సాధిస్తున్న ఉత్పత్తి లక్ష్యాలను పెంచాలని, ఎల్లప్పుడూ రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని సింగరేణి ఏరియా జీఎం శ్రీ దేవేందర్ సూచించారు. నూతన జనరల్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆయన శుక్రవారం ఏరియాలోని కాసీపేట 1గనిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను గని అధికారులు పుష్ప గుచ్ఛం అందించి, శాలువతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలుపుతూ, మొక్కను బహూకరించారు. అనంతరం ఏరియా జీఎం జి దేవేందర్ గని కార్యాలయంలో గనికి సంబంధించిన వివిధ మ్యాప్ లు, ప్లాన్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి ఎం రవీందర్, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, గని మేనేజర్ భూశంకరయ్య, గని రక్షణాధికారి సునీల్, ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, గని అధికారులు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేకే ఓసిపి కార్మికులకు హెచ్ఆర్ఏ చెల్లించాలి

### జిఎం కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా

### మద్దతు తెలిపిన అన్ని కార్మిక సంఘాలు



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణి ఏరియాలోని కేకే ఓసిపి లో పనిచేస్తున్న క్వార్టర్ లేని కార్మికులకు మున్సిపాలిటీ ప్రకారం ఇంటి కిరాయి(హెచ్ఆర్ఏ) చెల్లించాలని ఓసిపి కార్మికులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఏరియా జిఎం కార్యాలయం ఎదుట ఓసిపి కార్మికులు ధర్నా నిర్వహించి, అనంతరం ఏరియా జిఎం జి దేవేందర్ కు వినతిపత్రం అందజేయగా, ఈ కార్యక్రమానికి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) తో పాటు ఇతర అన్ని కార్మిక సంఘాలు హాజరై, కార్మికుల ఆందోళనకు మద్దతు తెలిపారు. అనంతరం కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, కేకే ఓసిపి ఏర్పడక ముందు, కేకే 2 భూగర్భ గనిగా ఉన్నప్పుడు, మున్సిపాలిటీ ప్రకారం ఇచ్చిన ఇంటి కిరాయి చెల్లించి, ఓసిపి గా మార్చిన తర్వాత ఎందుకు ఇవ్వడంలేదని సింగరేణి యాజమాన్యాన్ని ప్రశ్నించారు. ఓసిపి కి బదిలీపై వచ్చిన కొంతమంది కార్మికులకు మున్సిపాలిటీ ప్రకారం ఇంటి కిరాయి చెల్లించి, అనంతరం వాటిని తిరిగి రికవరి చేయడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న క్వార్టర్లు లేని కార్మికులకు ఇంటి కిరాయి అన్ని ఏరియాలో చెల్లిస్తున్న విధంగా ఏరియాలో సైతం కేక ఓసిపి కార్మికులకు ఇంటి కిరాయి చెల్లింపు పై సింగరేణి ఉన్నతాధికారులు అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏరియా నూతన జిఎం గా బాధ్యతలు చేపట్టిన జిఎం జి దేవేందర్ స్పందించి, ఓసిపి కార్మికులకు ఇంటి కిరాయి ఇప్పించాలని కోరారు. ఓసిపి కార్మికుల సమస్యపై ఏరియా జిఎం జి దేవేందర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేకే ఓసిపి కార్మికులు, అన్ని కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ సురేష్ షెట్కర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పీ.ఎస్.ఆర్, కె.బి.ఆర్..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

నారాయణ ఖేడ్ లో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ జన్మదిన వేడుకలో శుక్రవారం పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు, మాజీ సభాపతి, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి (పి ఎస్ ఆర్ ) తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాల్ రాజ్ (కేబీఆర్) తోపాటు నగేష్ షెట్కార్ , తదితరులు, పాల్గొన్నారు.

## విద్యార్థులు గొప్ప గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

విద్యార్థులు భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ లాంటి స్వాత్రంత్య సమరయోధులను, గొప్ప గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలని జనసేన పార్టీ విద్యార్థి విభాగం ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆవుల సాగర్ సూచించారు. శుక్రవారం ఆయన పట్టణంలోని పలు విద్యాసంస్థలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బంగ్లాదేశ్ దేశంలో హిందువులపై జరుగుతున్న ఊచకోతకు కారణం, ఆ దేశం విద్యార్థి దశ నుండే విద్యార్థులకు మతసామరస్యాన్ని దేశ సమగ్రత గురించి బోధించకపోవడమని తెలిపారు. భారత దేశంలో అలాంటి సంఘటనలు జరగకుండా, ఇక్కడ విద్య వ్యవస్థ దేశ సమగ్రత గురించి, ప్రతిరోజు ఒక స్వాతంత్ర్య సమయోధుని చరిత్ర గురించి విద్యార్థులకు చెప్పాలని సూచించారు. దీంతో విద్యార్థులు దేశభక్తులుగా తయారవుతారని, దేశభక్తులుగా ప్రతి ఒక్కరూ తయారైతే దేశం, మానవ సమాజం బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల పవన్ కళ్యాణ్, ఆవుల శ్రావణ్ కుమార్, హరీష్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణం,మండలంలో వరలక్ష్మీ వ్రతాన్ని శుక్రవారం మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు.శ్రావణమాసంలో వచ్చే రెండవ శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం అనాధిగా వస్తున్న ఆనవాయితి.శుక్రవారం ఉదయాన్నే ఇంటిల్లిపాది నిద్రలేచి,తలస్నానమాడి,సాంప్రదాయ నూతన వస్త్రాలు ధరించి,పూజామందిరాలను అలంకరించుకొని,అనంతరం లక్ష్మీదేవి విగ్రహాన్ని నిలుపుకొని సుంగధ పరిమళ ద్రవ్యాలను ఉంచి, సువాసనలు వెదజల్లే పూలచే అమ్మవారిని అలంకరించుకొని, కలశాన్ని ఏర్పాటుచేసి, అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా అమ్మవారికి వివిధ రకాలైన మధురమైన పదార్థాలు,పండ్లను నైవేద్యంగా సమర్పించారు.పూజానంతరం చుట్టుపక్కల గల బంధుమిత్రులను,ముత్తైదువులను ఆహ్వానించి, వారిచే ఆశీస్సులు తీసుకొని,వాయినలు అందజేశారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా పట్టణంలోని అన్ని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వరలక్ష్మీ వ్రతాన్ని పుర్కరించుకుని పలు ఆలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. ఆలయాల్లో జరిగిన సామూహిక వ్రతాల్లో మహిళలు, భక్తులు పాల్గొని, తరించిపోయారు.వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తే సకల సౌభాగ్యాలు, శుభాలు కలుగుతాయని, దీర్ఘసుమంగళిగా వర్ధిల్లవచ్చుని ముత్తైదువులు విశ్వాసం.దీంతో వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత భక్తి భావంతో ఉదయం ఇంటివద్ద ముగించుకొని, సాయంత్రం మహిళలంతా ఆలయాలకు చేరుకోవడంతో భక్తులతో ఆలయాలు కిక్కిరిసి పోయాయి. పట్టణంలోని పలు ప్రముఖ దేవాలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. బురదగూడెం త్రిశక్తి అష్టలక్ష్మి మహంకాళి దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఏర్పాట్లు మహిళలను,భక్తులను మంత్రముగ్ధులను చేస్తూ,వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.స్థానిక కేకే 1 సిఎస్పి సమీపంలోని దుర్గ మాత ఆలయంలో సైతం వరలక్ష్మీ వ్రత వేడుకలు వైభవంగా నిర్వహించారు.

## కిరాణా స్టోర్ ను ప్రారంభించిన ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్



టైమ్స్ ఆఫ్ వార్తు-బాన్సువాడ

బాన్సువాడ గ్రామీణ మండలం తాడ్కోల్ గ్రామములో యూత్ కాంగ్రెస్ నాయకుడు సాయి కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన కిరాణా స్టోర్‌ను శ్రావణ రెండో శుక్రవారం శుభ సందర్భంగా ప్రారంభోత్సవం చేసిన తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాల్ రాజ్ . ఆయన వెంట బాన్సువాడ సొసైటీ ఛైర్మెన్ కృష్ణ రెడ్డి గోపాల్ రెడ్డి , దత్తు , వెంకట్ రెడ్డి , రామ్ రెడ్డి , హన్మాండ్లు అబ్బాస్ ఖాన్, తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (17-08-24)MAA_times of varha main (13-2).qxd 8/17/2024 9:12 AM Page 5






టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
17-08-2024




# రేవంత్ రెడ్డి ప్రభుత్వ మంత్రి వర్గంలో లంబాడీలకు ప్రాతినిధ్యం కల్పించరా?

- గిరిజన సంక్షేమ శాఖ.. సలహా మండలిని ఏర్పాటు చేసేది నడు?
- బంజారా భాష పరిరక్షణకోసం రాజకీయాలక తీతంగా మరో పోరాటనికి సిద్ధం
- 14 కోట్ల మంది బంజారా భాష మాట్లాడే బూర్ బోలి భాషను. రాజ్యాంగ ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలి
- చేవెళ్ల దళిత గిరిజన డిక్లరేషన్ బహిరంగ సభలో ప్రకటించిన కార్పరేషన్లను నియమించరా?
- మైదాన ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న ఐదు ఐటిడిఏల ఏర్పాటు ఎన్నడు?
- 9 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో హరిజన గిరిజన మహిళలపై ముమ్మరంగా దాడులు అత్యాచారాలు
- దురదృష్ట అత్యాచార సంఘటనలపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలి..
- నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులతోపాటు పోస్కో కేసులు పెట్టి శిక్షించాలి?
- రామ్ బాల్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు బంజారా హక్కుల పోరాట సమితి

టైమ్స్ ఆఫ్ వార్త : యాదాద్రి

భారతదేశవ్యాప్తంగా 14 కోట్ల మంది బంజారా భాష మాట్లాడే వారు ఉన్నారని,బూర్ బోలి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ అధికరణలో చేర్చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రామ్ బాల్ నాయక్ పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీని శుక్రవారం ఏర్పాటు చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. స్వాతంత్ర్యం ఏర్పడి 78 సంవత్సరాలు గడిచినప్పటికీ దేశవ్యాప్తంగా 14 కోట్ల బంజారాలు మాట్లాడే భాష ను కేంద్ర ప్రభుత్వం 8వ షెడ్యూల్లో చేర్చకపోవడంతో తమ జాతి అన్ని విధాల నష్టపోతుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. తమ హక్కుల పరిరక్షణ కోసం గిరిజన కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ నాయకత్వంలో లంబాడీల హక్కుల సాధన కోసం దేశవ్యాప్త మరో ఉద్యమాన్ని రాజకీయాలకతీతంగా చేపట్టను న్నామని రాంబల్ నాయక్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో లంబాడి గిరిజలకు ప్రాతినిధ్యం లేకుండా పోయిందని, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి లేదని వారి సంక్షేమం కోసం ఏర్పాటు చేయాల్సిన సలహా మండలిని ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు.రాష్ట్రంలో నిర్వహించిన ఎన్నో పోరాటాల ఫలితంగా నాటి ప్రభుత్వాలు



గిరిజనులు నివసించే 3432 ఆవాసాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించడంతో తమ జాతి అభ్యర్థులు రాజకీయంగా ఎదిగే అవకాశం వచ్చిందని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా 1997 లంబాడ హక్కుల పోరాట సమితి తమ హక్కుల సాధన కోసం నిర్వహించిన స్ఫూర్తితో మరో మారు ఉద్యమాలు నిర్వహించేందుకు తెలంగాణలోని అన్ని జిల్లాలలో లంబాడ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కమిటీలు వేసి పోరాట స్ఫూర్తిని నింపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక మనుపు రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో పార్టీ నిర్వహించిన దళిత గిరిజన డిక్లరేషన్ మహాసభలో ఎస్సీ ఎస్టీల సంక్షేమం కోసం ఆదివాసి, బంజారా, ఎరుకల కార్పొరేషన్లను ఏర్పాటు చేసి ప్రతి కార్పొరేషన్లకు 500 కోట్ల నిధులు కేటాయిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే, అదేవిధంగా మైదాన ప్రాంతాలైన మహబూబ్ నగర్, ఖమ్మం, నల్గొండ, నిజాంబాద్ లలో ఐటీడీఏ లను ఏర్పాటు చేయడమే గాక ప్రతి ఐటీడీఏ అభివృద్ధి కోసం 500 కోట్ల నిధులు కేటాయిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ, ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2024 బడ్జెట్లో ప్రస్తావన లేకపోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటి కైనా ఆదివాసులకు, బంజారా సేవ లాల్, ఎరుకల జాతి అభ్యున్నతి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేరువేరుగా కార్పొరేషన్ లను ఏర్పాటు చేసి ప్రతి కార్పొరేషన్లకు 500 కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని అదేవిధంగా చేవెళ్ల డిక్లరేషన్ లో ప్రకటించిన ప్రకారం ప్రతి జిల్లాలో ఐటీడీఏ లను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.9 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో హరిజన గిరిజనులకు చెందిన మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆయన వివరించారు, శంషాబాద్ లో ఒక గిరిజన మైనర్ బాలికలపై అగ్ర వర్గాల చెందిన వారు అత్యాచారం చేయడమే గా ప్రైవేట్ డాక్టర్ తో గుట్టుచప్పుడు కాకుండా గర్భస్రావం చేయించడం జరిగిందని, ఇటువంటి హృదయవిధారక సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపి నిందితులకు ఫోక్సోచట్టం క్రింద కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై ఇంతవరకు ప్రభుత్వంలో కొనసాగుతున్న ఆదివాసి మహిళ నాయకురాలు, మంత్రివర్యులు సీతక్కగాని, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ గాని, ప్రభుతానికి సంబంధించిన అగ్ర నాయకులు గాని బాధితురాలి కుటుంబానికి పరావ ర్శించ లేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. అంతేగాక నల్గొండ, వరంగల్ ఖానాపూర్ జిల్లాలలో గిరిజన మహిళలపై లైంగిక దాడులు జరుగుతున్న ప్రభుత్వ యంత్రాంగం కఠినంగా వ్యవహరించడం లేదని ఆయన వివరించారు. నేటి ఆధునిక కంప్యూటర్ యుగంలో సమాజం ఎటు పోతుందని ఆయన ప్రశ్నించారు. దురదృష్టకరమైన సంఘటనలకు బాధ్యులైన వారికి గుర్తించి వారిపట్ల కఠినంగా వ్యవహరించక పోతే హరిజన, గిరిజన మహిళలపై లైంగిక దాడులు ఎక్కువ గా అవకాశాలు ఉన్నాయని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం సత్వర స్పందించి కఠినంగా వ్యవహరిం చి వారికి గుర్తించి ఉరితీయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా లంబాదా హక్కుల కమిటీ అధ్యక్షులు దారావత్ రాజు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధారావత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బానోతు భీమ నాయక్, బాబురావు, ప్రధాన కార్యదర్శి బానోతు లింగ నాయక్, బాలు నాయక్, ఉపాధ్యాయ సంఘాల జిల్లా నాయకులు రిటైర్డ్ ఆర్డీవో మమతా నాయక్, శంకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం రుణమాఫీ నిరూపిస్తే అక్కడే రాజీనామా!

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రం లో రైతు రుణమాఫీ 40 శాతం మాత్రమే చేశారని బిఆర్ఎస్ క్యార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కెటిఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్లో కెటిఆర్, ఇతర సీనియర్ పార్టీ నేతలు శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ రుణమాఫీలో సవాలక్ష కొ ర్రీలు, ఆంక్షలు పెట్టారని, రైతు రుణమా ఫీ పేరుతో ప్రజలను మోసం చేశారని ఆ యన ధ్వజ మెత్తారు. రైతు రుణమాఫీ పైన తాను సిఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసురుతున్నట్లు వెల్లడించారు. ఒకవేళ సిఎం రేవంత్రెడ్డి చేసిన రుణమాఫీ నిజమైతే, కొడంగల్ నియోజకవర్గానికే మీడియాతో కలిసి వెళ్దామన్నారు. ఒక్క రైతు వేదికలోనైనా వంద శాతం రుణమాఫీ జ రిగిందని ఒక్క రైతు చెప్పినా తాను రాజకీయాలను వదిలేస్తానని కెటిఆర్ సవాల్ విసిరారు. సిఎంకు దమ్ముంటే తన సవాల్ను స్వీకరించాలని ఛాలెంజ్ చేస్తున్న ట్లు వెల్లడించారు. రుణమాఫీలో డిసెంబ రు 9 నుంచి ఆగస్టు 15 వరకు జాప్యం చేశారని పేర్కొన్నారు. బ్యాంకు లకు 9 నెలల వడ్డీ ఎవరు కడతారు? అని ప్ర శ్నించారు. 22.37 లక్షల మంది రైతులకు రూ.17,934 కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని వెల్లడించారు. తాము ఉ న్నప్పుడు రుణమాఫీ చేశామని, రైతుబం ధు వేశామన్నారు.

## అటల్ బీహార్ వాజ్‌పేయి సేవలు మరువలేని

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్



టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లా పట్టణ కేంద్రంలోని శ్రీ అటల్ బీహార్ వాజ్‌పేయి పరమ దినాన్ని పురస్కరిం చుకొని బిజెపి కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 16వ తేదీ భారతరత్న మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి పరమ పదించినటువంటి రోజు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి సేవలు మన దేశానికే కాకుండా ప్రపంచానికి కూడా అందించబడ్డాయి వారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన మొదలుకొని చాలా రంగాలలో అనేకమైనటువంటి అభివృద్ధి జరిగినది వారి స్ఫూర్తితో ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన దేశ అభివృద్ధికై నిర్విరామం పని చేస్తా ఉన్నారు. వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడమైనది. ఇట్టి కార్యక్రమంలో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్‌తో పాటు ప్రధాన కార్యదర్శి యమ్ యల్ యన్.రెడ్డి, పట్టణ అధ్యక్షుడు న్యాయం ప్రసాద్ ఓబీసీ మధ్య అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ యువమోర్చా అధ్యక్షులు సతీష్ పటేల్ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సంగీత సీనియర్ నాయకులు కలిగి నాగరాజు రాము శివ సత్యనారాయణ మొదలగు వారు పాల్గొన్నారు.

## టిజెఎస్ శ్రేణుల సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

తెలంగాణ జన సమితి(టిజెఎస్) పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టిజెఎస్ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి బి బాబన్న ఆధ్వర్యంలో టిజెఎస్ శ్రేణులు మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా బాబన్న మాట్లాడుతూ, ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన ప్రొఫెసర్ కోదండరాం కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో విద్యా, సామాజిక న్యాయం, సామాజిక అభివృద్ధికి కోదండరాం అచంచలమైన అంకితభావం, ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వంతో ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కోదండరాం ప్రధాన పాత్ర పోషిస్తారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజెఎస్ జిల్లా అధ్యక్షుడు ఎన్ రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి గోనెల శ్రీనివాస్, నాయకులు బచ్చలి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ పాలన పారదర్శకంగా జరగాలి..

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



శుక్రవారం తూప్రాన్ ఆర్డీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ పరి శీలి ంచారు. ఈ సం ద ర్భ ంగా కార్యాలయంలో ఫైల్స్ నిర్వహణ, ల్యాం డ్ రెవెన్యూ ,ల్యాండ్ మేనేజ్మెంట్,ర్ .ర్ .ర్ , రెవిన్యూ కలెక్షన్, ప్రజలకు కావాల్సిన కనీస అవసరాల గురించి, సిబ్బంది పనితీరు సంబంధిత విషయాలను ఆర్డీవోను అడిగి తెలుసు క ున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ కార్యాలయ పనితీరు ప్రజలకు ఆదర్శంగా ఉండాలని వివిధ సమస్యలపై కార్యాలయానికి వచ్చే ప్రజలకు వారి సమస్యలను ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ జై చంద్రారెడ్డి సంబంధిత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బొలెరో వాహనం - బైక్ డీ ఒకరు మృతి

టైమ్స్ అఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



మెదక్ జిల్లా రామాయంపేట మ ండలం పట్టణకేంద్రంలో సాయిరాం టాకీస్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది., రామయంపేట వైపు నుంచి నార్సింగ్ వైపు వెళ్తున్న ఒక ద్విచక్ర వాహనాన్ని బొలెరో వాహనం ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తి వెంటనే సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. మిగతా మహిళలకు గాయాలయ్యాయి వెంటనే స్పందించిన స్థానికులు 108 అంబులెన్స్ సమాచారం అందించి రామయంపేట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియవలసి ఉంది.

# మహిళలపై అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్‌పల్లి

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పట్ల అనుచితంగా మాట్లాడి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్.. తెలంగాణ మహిళల పట్ల ఇంత అవమానకరంగా మాట్లాడి వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన కేటీఆర్ వైఖరిని నిరసిస్తూ మియాపూర్ మైత్రి నగర్ కమాన్ వద్ద నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు,డివిజన్ అధ్యక్షులు, మహిళలతో కలిసి నిరసన తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత బస్ ప్రయాణం తో ప్రజలలో వచ్చిన ఆదరణను చూసి ఓర్వలేక తెలంగాణ మహిళ సమాజ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడుతున్నారు, కేటీఆర్ ఒక ప్రధానమైన ప్రతిపక్ష పార్టీలో ఉండి, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలు,కార్యక్రమాలకు తనవంతుగా సలహాలు సూచనలు చేస్తూ,తెలంగాణ ప్రాంత ప్రజలకు లాభం చేకూర్చే విధంగా ఉండాలి కానీ తెలంగాణ సమాజం సిగ్గుపడేలా మాట్లాడం అనేది కేటీఆర్ యొక్క అనాలోచిత విధానానికి, అహంకారానికి నిదర్శనం అని అన్నారు. ఇక ముందు ఇలాంటి ధోరణిలో మాట్లాడకుండా ఉ ండాలని, కేటీఆర్ తెలంగాణ ప్రాంత మొత్తం ఆడపడుచులతో పాటు తన ఇంటి ఆడపడుచులను కూడా అవమానపరిచిన విధంగా మాట్లడడం చాలా బాధకరమని అని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కేటీఆరపై చర్యలు తీసుకోవాలని ఆయన మహిళా లోకానికి క్షమాపణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగం పల్లి నియోజకవర్గ అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు, నాయకులు, మహిళలు, యువకులు,యూత్ కాంగ్రెస్/ఎన్.ఎస్.యు.ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## సైబరాబాద్ కమిషనర్ చేతుల మీదుగా ఉత్తమ సేవ పథకం అందుకున్న మాదాపూర్ ట్రాఫిక్ ఎస్సై టీవీ రావు

### సిపీ అవినాష్ మహంతి చేతుల మీదుగా ఉత్తమ సేవా పథకం ఆదుకోవడం చాలా సంతోషం... ట్రాఫిక్ ఎస్సై టీవీ రావు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో గురువారం ఉత్తమ సేవా పథకం, మాదాపూర్ ట్రాఫిక్ ఎస్ఐ టీవీ రావు సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి ఐపీఎస్ చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మాదాపూర్ ట్రాఫిక్ ఎస్సై టీవీ రావు మాట్లాడుతూ సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి చేతుల మీదుగా ఉత్తమ సేవా పథకం ఆదుకోవడం చాలా సంతోషంకరమని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పథకాలు మరిన్ని రావాలని కోరుకుంటున్నాను అన్నారు.

## ఎవరి లోపంతో అనుమతి నిరాకరణ

### మెదక్ జిల్లాలో మెడికల్ కళాశాలకు ఆలస్యం ఎందుకు జరుగుతుంది

### బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

తెలంగాణ రాష్ట్రంలో 8 మెడికల్ కాలేజీలు నూతనంగా ఏర్పాటు చేయడానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం శిలాఫలకాలు వేసి ఆగమేఘాల మీద శంకుస్థాపన చేయడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో 8 జిల్లాల మెడికల్ కళాశాలలకు అనుమతులు కావాలని పంపారు మొదటి ఫేస్ లో నాలుగు జిల్లాలకు అనుమతులు వచ్చాయి రెండవ పేస్ లో మన మెదక్ జిల్లా తప్ప మూడు జిల్లాలకు మెడికల్ కళాశాలయొక్క అనుమతులు రావడం జరిగింది అక్కడ తరగతులు కూడా ప్రారంభం కాబోతున్నాయి మరి మన మెదక్ జిల్లాకు సంబంధించిన మెడికల్ కళాశాల ప్రారంభోత్సవంలో ఎందుకు ఆలస్యం అవుతుంది మెదక్ మీద చిన్న చూపు గత ప్రభుత్వానికి మరియు ఈ ప్రభుత్వానికి ఉన్నదని చెప్పక తప్పదు ఈ సందర్భంగా మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ గారి యొక్క బృందం మెదక్ జిల్లా సూపర్డెంట్ గారి దగ్గరికి వెళ్లి మెదక్ మెడికల్ కాలేజీ ప్రారంభంలో ఎందుకు జాప్యం జరుగుతున్నదని అడగడం జరిగింది దానికి వారు స్పందిస్తూ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ తెలంగాణ రాష్ట్రం వారి నుండి అనుమతులు రావాలి అనే చెప్పారు ఇట్టి విషయాన్ని మేము స్థానిక ఎమ్మెల్యేను కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగుతా ఉన్నాం రాజకీయాలను పక్కనపెట్టి మెదక్ మెడికల్ కళాశాల మంజూరు చేయడానికి పనులు చేయాలి కనీసం మెదక్ మెడికల్ కళాశాల వచ్చినట్టయితే మెదక్ కాస్తో కూస్తో అభివృద్ధి జరిగే అవకాశం ఉంటుంది అని చెప్పడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాకు లేని శాపం మన మెదక్ జిల్లాకు ఉన్నట్టు అనిపిస్తోంది గత ప్రభుత్వంలో మెదక్ ఉమ్మడి జిల్లాకు చెందిన హరీష్ రావు గారు ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఆ ప్రభుత్వంలో మెడికల్ కాలేజీ రాలేదు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో మెదక్ ఉమ్మడి జిల్లాకు సంబంధించినటువంటి దామోదర్ రాజనర్సింహగారు ఆరోగ్యశాఖ మంత్రి గా ఉన్నప్పటికీ మరి మెదక్ మోక్షం కలగడం లేదు అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ రావు గారు డాక్టర్ ఐ ఉండి కూడా మరి వైద్య కళాశాలకు చొరవ చూపకపోవడంలో అంతర్యమేంది, మెడికల్ కళాశాల ఏమి మౌలిక సదుపాయలు అవసరమో స్థానిక %మీూా% డాక్టర్ మైనాంపల్లి రోహిత్ రావు గారికి, వైద్య మంత్రి గారికి తెలియక పోవడం శోచనీయం, అని చెప్పి భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా ప్రశ్నిస్తుంది ఇందులో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే రెడ్డి పట్టణ అధ్యక్షుడు నయం ప్రసాద్ గడ్డం కాశీనాథ్ పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట గొప్ప వరం

### ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన బండి రమేష్, జీవీఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజకవర్గం, కూకట్పల్లి డివిజన్ లోని దయారుగుడాకి చెందిన సింగూరి నర్సింగరావు (కి.శే.) అనారోగ్యంతో కూకట్పల్లి లోని ఓమిని, రాందేవ్ రావు దవాఖానల్లో చికిత్సపొందుతుండగా మరణించడం జరిగింది, అనంతరం అయన కుమారుడు జీవన్, కూకట్పల్లి కాంగ్రెస్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావును సంప్రదించగ, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయానిదికి దరఖాస్తు చేయించగ రూ. 60000/- అరవయి వేయిలు మంజూరు అయినవి అట్టి చెక్కును బండి రమేష్ చేతులమీదుగా సింగూరి జీవన్ కు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మేకల రమేష్, మేకల సుదర్శన్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి జీవిఆర్ కి కృతజ్ఞతలు తెలిపిన సింగూరి జీవన్...

# ఇంటింటా ఇన్నోవేటర్ ప్రాజెక్ట్కూ విశేష స్పందన

### గ్రామస్థాయి నుండి కొత్త ఆవిష్కరణలు వెలికి రావడం సంతోషకరం

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మెదక్ జిల్లాలో ఘనంగా ఇంటింటా ఇన్నోవేటర్

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి-బైండ్ల లక్ష్మణ్



మెదక్ జిల్లాలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కార్యక్రమంలో , గ్రామ స్థాయి నుండి నూతన ఆవిష్కరణలను వెలికి తీయడానికి ఏర్పాటు చేసిన ఇంటింటా ఇన్నోవేటర్ ప్రాజెక్ట్ మంచి స్పందన తెచ్చుకుంది. ఈ ప్రాజెక్ట్ను గ్రామ స్థాయిలో విస్తరించేందుకు జిల్లా మరియు జిల్లా అధికారులు ఎంతో కృషి చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు శుక్రవారం ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఈ ఏడాది ఇంటింటా ఇన్నోవేటర్ 2024 ప్రాజెక్ట్కు రాష్ట్ర వ్యాప్తంగా 560 పైగా దరఖాస్తులు వచ్చాయన్నారు వీటిలో 170 కి పైగా ఆవిష్కరణలు ఎంపికయ్యాయని చెప్పారు. మెదక్ జిల్లాకు చెందిన 14 అప్లికేషన్లలో 09 మంది ఆవిష్కర్తలు రాష్ట్ర స్థాయిలో సెలెక్ట్ అయ్యాయి . అని వివరించారు ఈ సెలెక్ట్ అయిన ఇన్నోవేటర్స్కి రాష్ట్ర ప్రభుత్వం ప్రశంసా పత్రం అందించగా, ప్రతి ఒక్కరికీ 1000/- నగదు పురస్కారం జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ అందించి ప్రోత్సహించామన్నారు ఈ ఇంటింటా ఇన్నోవేటర్ ప్రాజెక్ట్ ద్వారా గ్రామస్థాయి నుండి కొత్త ఆవిష్కరణలు వెలికి రావడం సంతోషకరం అని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ ప్రాముఖ్యతను ప్రజలు గుర్తించి పాల్గొనడం అనేది జిల్లా అభివృద్ధికి చాలా కీలకం. అని అన్నారు ఎంపికైన ఆవిష్కరణలు సమాజానికి ఉపయోగపడే విధంగా మారాలని ఆకాంక్షించారు

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలు లో పాల్గొన్న టిపిసిసి కార్యదర్శి, కొ ఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ

### యువత మత్తు వైపు పరుగు పెడుతుంది..

### మనమంతా మత్తు వ్యసానాన్ని పారద్రోలాలి... గాలి బాలాజీ



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

78 వ స్వతంత్ర దినోత్సవ కార్యక్రమంలో భాగంగా పండితనెహ్రూ నగర్ లో డివిజన్ మైనారిటీ అధ్యక్షులు కరీం ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో ముఖ్యఅతిధి గా టి పి సి సి కార్యదర్శి, కొ ఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ పాల్గుని జాతీయ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచటం జరిగింది. 78 సంవత్సరాలలో మనం ఎంతో ప్రగతి సాధించిన దేశం విద్వేషం వైపు పయనిస్తుంది, దేశాన్ని కాపాడవలసిన యువత మత్తు వైపు పరుగు పెడుతుందని, మనమంతా ప్రతిజ్ఞ చేయాలనీ మత్తు వ్యసానాన్ని పారద్రోలాలని కోరారు... ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మోయిన్,ఇలియాజ్, మోసిన్ , ఖలీల్, ఆద్దు, నాయుడు, తదితరులు పాల్గొన్నారు..


## మల్లు భట్టి విక్రమార్కకి వినతిపత్రం



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క కి జగన్నాధపురం గ్రామ అభివృద్ధి కొరకు, డ్రైనేజీ మరమ్మత్తుల నిధులు కొరకు వినతిపత్రం అందజేసిన చింతకాని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, మరియు జగన్నాధపురం గ్రామస్తులు.

## వినతి పత్రాన్ని ఇచ్చిన బస్వాపురం కాంగ్రెస్ పార్టీ



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

బస్వాపురం గ్రామంలో ఉన్న నిరు పేదలకు గ్రామ లో గల ప్రభుత్వ భూమి లో ఇళ్ళ స్థలాలు కేటాయించి, వారికి ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షల రూపాయల ఇంటి పథకద్వారా ఇళ్లు నిర్మించి బస్వాపురంలోని పేదలకు కేటాయించ వలిసిందిగా మండల పరిధిలో ని జగన్నాథపురం గ్రామం లో ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క నీ కలిసి వినతి పత్రాన్ని ఇచ్చిన బస్వాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ.

## ఏపూరి మహేష్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న పుట్టపాక చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండలం టిఆర్ఎస్ నాయకులు ఏపూరి మహేష్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న పుట్టపాక చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వర్గాల వెంకటేశం గారు పట్టు శాలువతో సత్కరించినారు వారితోపాటు టిఆర్ఎస్ మండల నాయకులు బొల్లపల్లి వెంకటేశ, సంస్థాన్ నారాయణపురం పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గజం శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జెఎన్టియూలో తీజ్ నిమజ్జన ఉత్సవ మహోత్సవం




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ విశ్వవిద్యాలయం (జె ఎన్ టి యూ ) లో తీజ్ ఉత్సవ నిమజ్జన మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ ఉత్సవంలో విశ్వవిద్యాలయ రెక్టర్ ప్రొఫెసర్ విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ జీవన్ నరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. భోగ్బండారో కార్యక్రమంతో ఈ ఉత్సవం ప్రారంభమైంది, బంజారా యువతులు తీజ్ గుట్టలను భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సేవలాల్ మహారాజ్ కి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ధరావత్ వినోద్ నాయక్, జె ఎన్ టి యూ హెచ్ బంజార విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా ఉత్సవాన్ని నిర్వహించగా, పూర్వ అధ్యక్షులు ధరావత్ నరేందర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకాశ నాయక్, సింహాద్రి భూక్య విష్ణు నాయక్, లాకావత్ లైలా, బానోత్ అనూష, గౌతమి, అరుణ, శిరీష, హర్షిని తదితరులు పాల్గొన్నారు. బాలకృష్ణ, కోటియా నాయక్, రీసెర్చ్ స్కాలర్స్ గూగుల్ అవినాష్ తో పాటు అనేక మంది విద్యార్థులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. తీజ్ మొక్కల్ని పూజించి, యూనివర్సిటీ పెద్దల ఆశీర్వాదం తీసుకుని, యువతులు దైవాన్ని కొలిచిన ఘట్టం చాలా గొప్పగా జరిగింది.

## ఎమ్మెల్యే కృష్ణారావు వ్యక్తి గత సహాయకులు అమర్నేని సత్యనారాయణ జన్మదిన వేడుకలు..

### శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే కృష్ణా రావు



టైమ్స్ ఆఫ్ వార్త -కూకట్ పల్లి

ఎన్నో సంవత్సరాలుగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వ్యక్తి గత సహాయకులుగా సేవలందిస్తున్న అమర్నేని సత్యనారాయణ జన్మదినం సందర్భంగా శాలువా కప్పి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు...

## పాము కాటుతో మహిళ మృతి



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

పాము కాటుతో మహిళ మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని పెద్ద బీరవల్లి గ్రామానికి చెందిన గొర్రె ముచ్చు ఆరోగ్యం (35) మండల కేంద్రంలోని పాత ఇనుప కొట్టు లో రోజువారి కూలి పనిచేస్తూ ఉంటుంది.గురువారం రోజున పనిచేస్తున్న సమయంలో వెనక నుండి వచ్చిన రక్తపింజర పాము కాటు వేయడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. హుటాహుటిన చికిత్స నిమిత్తం ఖమ్మం పట్టణంలోని శ్రీరక్ష హాస్పిటలు కు తీసుకువెళ్లిగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలికి భర్త ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆరోగ్యం మృతితో గ్రామంలో విషాదఛాయలనుకున్నాయి.

## తెలంగాణ మహిళలను కించపరిచిన కేటీఆర్ భేషరతుగా క్షమాపణలు చెప్పాలి

### తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి

బిఆర్ఎస్ పార్టీ ని తెలంగాణ ప్రజలు ఫామ్ హౌస్ కు పంపించడంతో సహనం కోల్పోయిన మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణ మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ కేటీఆర్ తక్షణమే తెలంగాణ మహిళలకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కళ్లెం సుజాత రెడ్డి తో కలిసి ఆయన మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రామ్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు సంతోషంగా ప్రయాణించడం ఓర్చుకోలేక సహనం కోల్పోయిన ఆయన మహిళలు బస్సులలో కుటుంబాలతో కలిసి డాన్స్ చేసుకోండి అంటూ తెలంగాణ మహిళలను కించపరిచేలా వ్యాఖ్యానించడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికారం కోల్పోయిన కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని నీకు జన్మనిచ్చిన తల్లి తోడబుట్టిన సోదరి కూడా మహిళలే అనే విషయాన్ని గుర్తించుకోవాలని హితవు పలికారు.మీ ఇంట్లో ఆడవాళ్లు కూడా కార్లలో బస్సులో తిరుగుతూ బ్రేక్ డాన్స్ లు చేస్తున్నారా అంటూ ఎద్దేవా చేశారు.నీ అయ్య కెసిఆర్ ఇలా చిల్లర మాటలు మాట్లాడితేనే తెలంగాణ ప్రజలు కారు కాల్చి వాత పెట్టి ఫామ్ హౌస్ కు పరిమితం చేశారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతుండడంతో జీర్ణించుకోలేని ప్రతిపక్ష నాయకులు సహనం కోల్పోయి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహిళపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని మహిళలకు క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో మహిళలు రోడ్డుపైన పరిగెత్తించే కొడతారని హెచ్చరించారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నాయకులకు ఎన్నో పబ్బులు ఉండేవని అందులో డ్రగ్స్ మత్తుమందులు సేవించి డాన్సులు చేసిన చరిత్ర మీదని పచ్చకామెర్లు వచ్చిన వాడికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుందని చురకలాంటించారు. ఫామ్ హౌస్ లో పడుకొని ప్రభుత్వాన్ని నడిపే పార్టీ లాంటిది కాంగ్రెస్ పార్టీ కాదని,ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం అని అన్నారు.లక్ష రూపాయల రుణమాఫీని ఐదు సంవత్సరాల కాలం లో విడతల వారీగా నెరవేర్చలేకపోయారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీని 30 వేల కోట్ల రూపాయిలు రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. మాట ఇస్తే మడమ తిప్పని నైజాం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ది అన్నారు. రుణమాఫీతో రైతులు సంతోషంగా ఉండటం కూడా బీఆర్ఎస్ నాయకులకు మింగుడు పడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కృంగిన మ్యాన్ హెూల్ ఆదమరిస్తే అంతే సంగతులు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని వీరభద్ర నగర్ కాలనీ పోస్ట్ ఆఫీస్ సమీపంలోని రోడ్డులో మ్యాన్ హెూల్ క్రుంగి ఇలా ప్రమాదకరంగా మారింది. అసలే వర్షాకాలం కావడంతో ఈ మార్గంలో రాకపోకలు కొనసాగించే వాహనదారులు బాటసారులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించే మ్యాన్ హెూల్ మరమ్మత్తులు చేపట్టాలని వీరభద్ర నగర్ కాలనీ వాసులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

TIMES OF VARTHA (17-08-24)MAA_times of varha main (13-2).qxd 8/17/2024 9:12 AM Page 7



## టిడిపి నాయకుడు ఏనుగు శంకర్రావు ని పరామర్శించిన డాక్టర్ వాసిరెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని రాపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఏనుగు శంకర్రావు ఇటీవల చంద్రుగొండలోని శుభకార్యానికి వెళ్తూ ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుంచి పడి గాయపడగా ఖమ్మం హాస్పిటల్లో చికిత్స చేయించుకోవటం జరిగినది. చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన శంకర్రావు ను శనివారం రాపల్లి లోని వారి స్వగృహంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మధిర నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పరామర్శించడం జరిగినది. వారు తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి వెంట బోనకల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, జిల్లా తెలుగు యువత కార్యదర్శి మైనేని రవికుమార్, రాపల్లి గ్రామ అధ్యక్షులు సాధినేని సీతారామకృష్ణ, తెలుగు యువత నాయకులు ఏనుగు అన్వేష్, బెజ్జం రాయప్ప తదితరులు ఉన్నారు.

## తెలంగాణ చీఫ్ మినిస్టర్స్ కప్ 2024 క్రీడా జాబితాలో-బాల్ బాడ్మింటిన్ క్రీడను చేర్చాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని బోనకల్ గ్రామానికి చెందిన, సీనియర్ బాల్ బాడ్మింటన్ క్రీడా కారుడు షైక్ అజ్గర్ ,తెలంగాణ ప్రభుత్వ నిర్వహించ బోయే చీఫ్ మినిస్టర్స్ కప్ -2024 క్రీడా జాబితాలో చేర్చా లని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ప్రభుత్వ బడ్జెట్, లో క్రీడలకు కేటాయించిన బడ్జెట్ కేటాయించినందుకు, రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి , చైర్మెన్ కి బాల్ బాడ్మింటిన్ క్రీడాకారులు తరుపున కృతజ్ఞతలు తెలిపారు,.అదే విధంగా గ్రామీణ క్రీడా అయిన బాల్ బ్యాట్మెంటన్, క్రీడను అప్పటి ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా పని చేసిన దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 2006 లో ప్రభుత్వ సీఎం కప్ టోర్నమెంట్ ప్రతిస్టాత్మకంగా నిర్వహహించారు అని గుర్తు చేశారు .2006 సంవత్సరంలో మా క్రీడ కు టోర్నమెంట్ లో స్థానము కల్పించారు. ఇప్పుడు కూడా అదేవిధంగా, స్థానం కల్పించమని కల్పించకమని,గ్రామీణ క్రీడలను ఆదరించాలని హైదరాబాద్ లో వారి కార్యలయం లో తెలంగాణ రాష్ట క్రీడా ఆధారిటీ చైర్మెన్ శివ సేన రెడ్డి ,కివిజ్ఞప్తి చేయడం జరిగినది. దీనికి చైర్మన్ సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా చైర్మెన్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## వెంగళరావు ప్రాజెక్ట్ కాల్వకు మరమ్మత్తులు చేయించండి ప్రాజెక్ట్

**- రైతులతో కలిసి కాలువను సందర్శించిన బీఆర్ఎస్ నాయకులు**

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



చంద్రుగొండ మండలంలో ప్రధాన ఆయకట్టు కలిగిన సాగునీటి ప్రాజెక్టు వెంగళరావు ప్రాజెక్టు కాలువకు పడ్డ బుంగను మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక రైతులతో కలిసి శుక్రువారం కాలువను పరిశీలించారు. నెలరోజుల క్రితం ప్రాజెక్టు కాలువ సిమెంటు సైడు గోడ కూలిపోయింది. అలాగే బుంగపడి నీళ్లని వృధాగా పోతున్నాయి. ఇదే విషయాన్ని స్థానిక రైతుల ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు ప్రాజెక్టు కాలువను సందర్శించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు (బాబు) మాట్లాడుతూ.. ప్రాజెక్టు కాలువ సైడ్ వాల్ కూలిపోయి నెల రోజులు దాటిన కూడా అధికారులు ఇంకా పరిశీలించలేదని బుంగపడి 20 రోజులు అవుతున్న ఎందుకు పట్టించుకోవడం లేదని అధికారులను ప్రశ్నించారు. పంటలు ఎండిపోయేదాకా పట్టించుకోరా ? అని అధికారులు తీరును ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారుల తీరు మారకపోతే త్వరలోనే రైతులతో కలిసి మండల కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి సంగొండి రాఘవులు, జిల్లా నాయకులు మేడా మోహన్ రావు, నాయకులు బీరకాయల వెంకటేశ్వర్లు, సానిక మల్లేష్, రైతులు పాల్గొన్నారు.

## పిడుగు పడి యువ రైతు మృతి



పిడుగు పడి యువ రైతు మృతి చెందిన ఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే..స్థానికుల కథనం ప్రకారం.. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలానికి చెందిన చౌదరి రమేష్ (30) అనే వ్యక్తి మండలంలోని చింతకర్ర గ్రామానికి వెళ్లే దారిలో షేక్ హుస్సేన్ అనే వ్యక్తి యొక్క పొలంలో వ్యవసాయం పనులు చేయడానికి వెళ్లాడు. ఈ క్రమంలో వ్యవసాయ పనులు చేస్తుండగా పిడుగు పడడంతో చౌదరి రమేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని స్థానిక ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య చౌదరి సుమిత్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## తెలంగాణ మహిళలను కించపరిచిన కేటీఆర్ క్షమాపణలు చెప్పాలి

**తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



బిఆర్ఎస్ పార్టీ ని తెలంగాణ ప్రజలు ఫామ్ హౌస్ కు పంపించడంతో సహనం కోల్పోయిన మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణ మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ కేటీఆర్ తక్షణమే తెలంగాణ మహిళలకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కళ్లెం సుజాత రెడ్డి తో కలిసి ఆయన మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రామ్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు సంతోషంగా ప్రయాణించడం ఓర్చుకోలేక సహనం కోల్పోయిన ఆయన మహిళలు బస్సులలో కుటుంబాలతో కలిసి డాన్స్ చేసుకోండి అంటూ తెలంగాణ మహిళలను కించపరిచేలా వ్యాఖ్యానించడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికారం కోల్పోయిన కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని నీకు జన్మనిచ్చిన తల్లి తోడబుట్టిన సోదరి కూడా మహిళలే అనే విషయాన్ని గుర్తించుకోవాలని హితవు పలికారు.మీ ఇంట్లో ఆడవాళ్లు కూడా కార్లలో బస్సులో తిరుగుతూ బ్రేక్ డాన్స్ లు చేస్తున్నారా అంటూ ఎద్దేవా చేశారు.నీ అయ్య కెసిఆర్ ఇలా చిల్లర మాటలు మాట్లాడితేనే తెలంగాణ ప్రజలు కారు కాల్చి వాత పెట్టి ఫామ్ హౌస్ కు పరిమితం చేశారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతుండడం తో జీర్ణించుకోలేని ప్రతిపక్ష నాయకులు సహనం కోల్పోయి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహిళపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని మహిళలకు క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో మహిళలు రోడ్డుపైన పరిగెత్తించే కొడతారని హెచ్చరించారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నాయకులకు ఎన్నో పబ్బులు ఉండేవని అందులో డ్రగ్స్ మత్తుమందులు సేవించి డాన్సులు చేసిన చరిత్ర మీదని పచ్చకామెర్లు వచ్చిన వాడికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుందని చురకలాంటించారు. ఫామ్ హౌస్ లో పడుకొని ప్రభుత్వాన్ని నడిపే పార్టీ లాంటిది కాంగ్రెస్ పార్టీ కాదని,ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం అని అన్నారు.లక్ష రూపాయల రుణమాఫీని ఐదు సంవత్సరాల కాలం లో విడతల వారీగా నెరవేర్చలేకపోయారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీని 30 వేల కోట్ల రూపాయిలు రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. మాట ఇస్తే మడమ తిప్పని నైజాం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ది అన్నారు. రుణమాఫీతో రైతులు సంతోషంగా ఉండటం కూడా బీఆర్ఎస్ నాయకులకు మింగుడు పడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 27న పటాన్ చెరువులో తెలంగాణ పౌరసరఫరాల రేషన్ డీలర్ల సంక్షేమ సదస్సు

- **ముఖ్యఅతిథిగా రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ హాజరు**
- **రేషన్ షాపులను మినీ సూపర్ బజార్లుగా మార్చాలి..**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

తెలంగాణ పౌర సరఫరాల సంస్థ లో పనిచేస్తున్న రేషన్ డీలర్ల సంక్షేమ సదస్సు ఈనెల 27న పటాన్ చెరువురులో జరగబోనున్నదని రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాకోటి రాజు, యాదాద్రి భువనగిరి జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు ఎలుగల రాజయ్య, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ , సామాజిక కార్యకర్త మాటూరి బాలేశ్వర్ లు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో వారు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ పటాన్ చెరువులో ఈనెల 27న నిర్వహించబోవు తెలంగాణ పౌరసరఫరాల సంస్థ రేషన్ డీలర్ల సంక్షేమ సదస్సు కు ముఖ్యఅతిథిగా రాష్ట్ర నీటిపారుదల సివిల్ సప్లై శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరు కాబోతున్నారని వారు తెలిపారు. ఈ సదస్సుకు తెలంగాణ రాష్ట్రంలోని 7 200 మంది రేషన్ డీలర్లు హాజరుకానున్నారని వారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. రేషన్ డీలర్ల సంక్షేమానికి 5000 రూపాయలు నిధులను ప్రభుత్వం కేటాయించాలని,



అదేవిధంగా రేషన్ షాప్ ద్వారా విక్రయించే వస్తువుల కు ప్రభుత్వం చెల్లించే కమిషన్ పెంచాలని. రాష్ట్రవ్యాప్తంగా కలిగి ఉన్న రేషన్ దుకాణాలను మినీ సూపర్ బజార్లు గా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని వారు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ క్యాబినెట్ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డితో కోరనున్నాట్లు వారు వివరించారు.

## సామాజిక తనిఖీలు బయటపడ్డ ఉపాధి హామీ అక్రమాలు

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



చంద్రుగొండ మండలంలో గత సంవత్సరం 3.51కోట్లు రూపాయలు వీటిలో మెటీరియల్ కాంపోనెంట్ 26.46 లక్షలు కూలీలకు 3.25 కూలీలకు కేటాయించారు. సామాజిక తనిఖీ లో జిల్లా అదనపు డీ.ఆర్. డి.వో ఎస్.రవి జిల్లా విజిలెన్స్ అధికారి రమణ అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి అనూష జిల్లా అంబుడ్స్ మెన్ ప్రకాష్ జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారి అనిల్ కుమార్ స్టేట్ రిసోర్స్ పర్సన్ కొమరయ్య ఎంపీడీవో అశోక్ లు హాజరయ్యారు. 14 పంచాయతీల్లో జరిగిన ఉపాధి పనుల్లో చాలాచోట్ల అవినీతికి పాల్పడ్డట్లు దామరచర్ల పంచాయతీలో రహదారి పక్కన నాలుగు వందల మొక్కలు నాటితే నెలకు 25 మాస్టర్లు ఇచ్చి వాటిని రక్షించాల్సి ఉండగా అదనంగా 28000 చెల్లించినట్లు ప్రజావేదికలో వెల్లడించారు బెండలపాడు పంచాయతీలో కొబ్బరి మొక్కలు ఏడు మంది రైతులు తోవ్వుకొని మొక్కలు నాటుకున్నారు మేట్ రైతులకు చెల్లించాల్సిన ఉపాధి డబ్బులు చెల్లించకుండా అతని బంధువులు పరిచయస్తులు పేర్లు రాసుకొని 87 మందికి డబ్బులు చెల్లించినట్లు రూ లక్ష 66 వేలు పక్కదారి పట్టినట్లు వెల్లడైంది. మంగయ్య బంజర పంచాయతీలో మేట్ 252 మంది కూలీల వద్ద ఎక్కువ డబ్బులు వచ్చేలా చేస్తానని రెండు లక్షల 25000 కూలీల వద్ద అక్రమంగా వస్తువులు చేసినట్లు వెల్లడించారు మండలంలో అన్ని పంచాయతీల్లో నాటిన మొక్కల్లో సగానికి పైగా చనిపోయినట్లు వెల్లడైంది 14 పంచాయతీలు లక్ష 40 వేల 798 రూపాయలు రికవరీ చేయాలని ఆరు పనులను కాలనీ కంట్రోల్ విభాగా అధికారులచే విచారణ చేయాలని ఇద్దరు మేట్లపై పోలీస్ కేసు నమోదు చేయాలని అధికారులు ఎంపీడీవో బయ్యారపు అశోక్ ఆదేశించారు.



## చిన్నగూడూరు వాసి గాడిపెల్లి సంతోష్‌కు కఠిన సేవా పతకం...!

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన గాడిపెల్లి సంతోష్ కుమార్ కు పోలీస్ శాఖలో కఠిన సేవా పతకం లభించింది. కొత్తగూడెం 6వ బెటాలియన్ కు చెందిన సంతోష్ కుమార్ వరంగల్ జిల్లా మామునూర్ 4వ బెటాలియన్ ఆర్ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నాడు. 2024 రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కఠిన సేవా పతకానికి ఎంపికయ్యాడు. గురువారం భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించిన 78వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా కఠిన సేవా పతకం అందుకున్నారు. ఈ సందర్భంగా గాడిపెల్లి సంతోష్ కు వారి బంధువులు, గ్రామ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

TIMES OF VARTHA (17-08-24)MAA_times of varha main (13-2).qxd 8/17/2024 9:12 AM Page 8



## చంద్రుగొండ మండలానికి సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు నీళ్లు ఏవి?

### -రైతు సంఘం నాయకులు పెద్దిని.వేణు డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త – చంద్రుగొండ



శుక్రవారం సిపిఎం మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం పెద్దని వేణు మాట్లాడుతూ గతంలో తమ్మినేని వీరభద్రం సాగునీటి సాధన యాత్ర ద్వారా దుమ్ముగూడెం ప్రాజెక్టు నిర్మించాలని పెద్ద ఎత్తున పాదయాత్ర నిర్వహించడం ద్వారా ఆరోజు అప్పుడున్న పాలకులు రాజీవ్ సాగర్ అని పేరు మార్చి శంకుస్థాపన చేసి పైపులైన్లు వేశారు. అవి నిరుపయోగంగా పోయాయి. గత టిఆర్ఎస్ ప్రభుత్వం దాని పేరు మార్చి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా నామకరణం చేశారు. దానిని ఇప్పుడున్న ప్రభుత్వం వారు డిజైన్ మార్చి ఖమ్మం జిల్లాకు నీరు ప్రవహించేలా కృషి చేస్తున్నారు. ప్రాజెక్టు ఏర్పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నీళ్లు కావాలని ప్రాజెక్టు రూపకల్పన చేసి ఈ జిల్లాకు నీరు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాకు నీరు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని దీనిని రైతు సంఘం తరపున అడ్డుకుంటాం అన్నారు ప్రభుత్వం కళ్లు తెరిచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతి సాగునీరు ప్రాజెక్టు, లింకు కాలువల ద్వారా చెరువులకు నీరు అందించి రైతులను ఆదుకోవాలని, అదే విధంగా రైతుల్లో స్పృహను కల్పించడం కోసం రాబోయే రోజుల్లో రైతు జాత కార్యక్రమం రూపకల్పన జరుగుతుందని రైతులందరి ద్వారా ప్రభుత్వ మెడలు వంచేలా ఈ జిల్లా రైతాంగాన్ని తయారు చేస్తామని రైతులు, అదేవిధంగా ప్రతిపక్ష పార్టీలు కలసి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు,రాయి రాజా, పార్టీ సభ్యులు పొట్రు .వీరభద్రం గ్రామ రైతులు మరకాల. లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషల్ గురుకులాలాకు డబుల్ రోడ్ల నిర్మాణం కోసం అధికారులు పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



మండల పరిధిలోని లక్ష్మీపురం రెవెన్యూ పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో ఇంటర్నేషనల్, గురుకుల భవన నిర్మాణాలు చేపట్టేందుకు రెండు రోజుల క్రితం అధికారులు స్థల పరిశీలన చేసిన విషయం తెలిసిందే. తాజాగా గోవిందాపురం నుంచి ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్స్, గురుకుల పాఠశాలలో నిర్మించనున్న ప్రదేశం వరకు నూతన రోడ్ల నిర్మాణం కోసం ప్రస్తుత రొడ్ల యొక్క విస్తీర్ణం, డబుల్ రోడ్ నిర్మాణాలు చెప్పట్టెందుకు తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ డీఈఈ కోటేశ్వర రావు, ఏఈ నవీన్ లు శుక్రవారం పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిర్దావర్ గుగులోత్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ ఉమ్మనేని బాబు ఉన్నారు.

# మోగి మరో నగారా

(మొదటి పేజీ తరువాయి)..

కేటగిరీ కిందకే వస్తాయి. హర్యానాలో2,03,00,255 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 2,01,90,184 మంది జనరల్ ఓటర్లు కాగా, 1,10,071 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారు. 4,70,460 మంది మొదటి సారి ఓటర్లు ఉన్నారు. 2,46,207 మంది 85 ఏళ్లు దాటిన..వద్ధులు, 1,49,239 మంది దివ్యాంగులు ఉన్నారు. థర్డ్ జెండర్ ఓటర్లు 455 మంది ఉన్నారు. పోలింగ్ స్టేషన్లు 20,629 ఏర్పాటు చేస్తున్నారు.



### హర్యానా ఎన్నికల షెడ్యూల్

హర్యానాలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో అక్టోబర్ 1న పోలింగ్ జరుగుతుంది. ఇందుకు గాను, సెప్టెంబర్ 5న నోటిఫికేషన్ విడుదలవుతుంది. సెప్టెంబర్ 12తో నామినేషన్ల దాఖలకు గడువు ముగుస్తుంది. సెప్టెంబర్ 13న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. 16తో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. అక్టోబర్ 1న పోలింగ్ జరుగుతుంది.

### జమ్మూకశ్మీర్ ఎన్నికల షెడ్యూల్

తొలి విడత పోలింగ్ సెప్టెంబర్ 18న జరుగుతుంది. ఇందుకోసం ఆగస్టు 20న నోటిఫికేషన్ విడుదలవుతుంది. ఆగస్టు 27తో నామినేషన్ల దాఖలకు గడువు ముగుస్తుంది. ఆగస్టు 28న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు ఆగస్టు 30తో ముగుస్తుంది. రెండో విడత పోలింగ్ సెప్టెంబర్ 25న జరుగుతుంది. ఇందుకోసం ఆగస్టు 29న నోటిఫికేషన్ విడుదలవుతుంది. సెప్టెంబర్ 5తో నామినేషన్ల దాఖలకు గడువు ముగుస్తుంది. సెప్టెంబర్ 6న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. సెప్టెంబర్ 9తో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. మూడో విడత పోలింగ్ అక్టోబర్ 1న జరుగుతుంది. దీనితో పోలింగ్ ముగుస్తుంది. ఇందుకోసం సెప్టెంబర్ 5న నోటిఫికేషన్ వెలువడుతుంది. సెప్టెంబర్ 12తో నామినేషన్ల దాఖలకు గడువు ముగుస్తు ంది. సెప్టెంబర్ 13న నామినేషన్ల పరిశీలన జరుగతుంది. సెప్టెంబర్ 17తో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. 90 అసెంబ్లీ స్థానాలకు గాను తొలి విడతలో 24 అసెంబ్లీ స్థానాలకు, రెండో విడతలో 26 అసెంబ్లీ స్థానాలకు, మూడో విడతలో 40 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగుతుంది.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ తరువాత ప్రకటిస్తాం

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ తరువాత ప్రకటిస్తామని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ అన్నారు. గతసారి మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించామని, అప్పుడు జమ్మూకాశ్మీర్ ఎన్నికల అంశం తెరపైకి రాలేదని అన్నారు. ఈ ఏడాది నాలుగు ఎన్నికలు ఉన్నాయని, ఇవి పూర్తయిన వెంటనే ఐదో రాష్ట్రానికి అసెంబ్లీకి ఎన్నికలు ఉంటాయని చెప్పారు. జమ్మూకాశ్మీర్, హర్యానా, మహారాష్ట్ర, జారా?ండ్, ఢిల్లీ ఎన్నికలు వరుసగా జరగాల్సి ఉన్నాయని చెప్పారు. భద్రతా బలగాలు అందుబాటులో ఉండే విషయాన్ని పరిగణనలోకి తీసుకుని రెండేసి రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్టు చెప్పారు. దీనికి తోడు, మహారాష్ట్రలో వర్షాలు కురుస్తుండటంతో పాటు వరుసగా..పిత పక్షం, దీపావళి, గణేష్ చతుర్థి పండుగలు ఉండటం కూడా కారణాలని చెప్పారు. వెంటనే ఎన్నికలు జరిగితే ఎన్నికల ప్రక్రియను క్లిష్టతరం చేస్తుందని అన్నారు. శాసనసభ పదవీకాలం ముగియడానికి ఆరు నెలల ముందు ఎన్నికలను షెడ్యూల్ చేసే వెసులుబాటు ఈసిఐకి ఉందని, అవసరమైన అన్ని సన్నాహాలు పూర్తయిన తరువాత మహారాష్ట్ర ఎన్నికలకు మరింత అనుకూలమైన సమయాన్ని ఎంచుకోవడానికి వీలు కల్పిస్తుంద ని అన్నారు.మహారాష్ట్ర ఎన్నికలకు సంబంధిం చిన షెడ్యూల్‌ను విడుదల చేయకుండా వాయిదా వేయడంపై శివసేన నేత ఆదిత్య ఠాక్రే విమర్శించారు. కేంద్ర ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కేంద్ర ఎన్నికల సంఘం రాజకీయ ఒత్తిళ్లకు లొంగిపోయిందని విమర్శించారు. జమ్మూకా శ్మీర్‌లో భద్రతను మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న వాదనలను ఆయన ప్రశ్నించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో జాప్యం అధికార పార్టీకి సిద్ధం కావడానికి మరింత సమయం ఇచ్చేందుకు వాయిదా వేశారని ఆదిత్య ఠాక్రే ఆరోపించారు. అయితే మహారాష్ట్ర ప్రజలు ఇప్పటికే లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్తుత ప్రభుత్వాన్ని తిరస్కరించారని, మరోసారి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా తిరస్కరిస్తారని స్పష్టం చేశారు.

## రేవంత్‌పై చీటింగ్ కేసు పెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)..

ఈ మాత్రానికే హరీశ్‌రావు రాజీనామా చేయాలని రంకెలు వేస్తున్నారు.రేవంత్‌రెడ్డికి దమ్ముంటే రైతులకు వందశాతం రుణ మాఫీ జరిగినట్లు నిరూపించాలి. సీఎం సొంత నియోజక వర్గంలో ఏదైనా గ్రామానికి మీడియాతో కలిసి వెళ్దాం. అక్కడ వంద శాతం రుణమాఫీ జరిగిందని ఒక్క రైతు చెప్పినా.. నేను నా పదవికి రాజీనామా చేయడమే కాకుండా రాజకీయ సన్యాసం చేస్తా" అని ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రుణమాఫీలో సవాలక్ష కొర్రీలు, ఆంక్షలు విధించి ఎక్కువ మందిని అనర్హులుగా నిర్ణయించారన్నారు. సెక్యూరిటీ లేకుండా ప్రజల్లోకి వెళితే.. రేవంత్‌రెడ్డిని ప్రజలు ఫుట్‌బాల్ ఆడతారని వ్యాఖ్యానించారు. తెలంగాణలో బాక్రానంగల్ అంటూ రేవంత్‌రెడ్డి మాట్లాడడం చూస్తే.. ఆయన



మానసిక పరిస్థితి బాగోలేదేమోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. తమ పార్టీ నాయకులు నియోజకవర్గాల్లో పరిశీలించి రైతుల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తారని, అందరికీ రుణమాఫీ చేయకుంటే కోర్టుకైనా వెళ్తామని కేటీఆర్ పేర్కొన్నారు. కాగా, తమిళనాడులోని కీలక పార్టీలతోపాటు ఏపీలోని టీడీపీ, వైఎస్సార్‌సీపీ పని తీరుపై అధ్యయనం చేసి.. తమ పార్టీలో అవసరమైన మార్పులు చేస్తామని కేటీఆర్ చెప్పారు. కాగా, ప్రెసిడెంట్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డు అందుకున్న మాదాపూర్ సీసీఎస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ యాదయ్యకు ఎక్స్ వేదికగా కేటీఆర్ అభినందనలు తెలిపారు.

# అర్హులందరికీ రుణమాఫీ

ఎద్దేవా చేశారు.


### నేను ప్రజలకు చేయాల్సిందే పెండింగ్‌లో ఉంది

తాను ఏం చేసినా ఎవరో ఒక్కరి నుంచి వ్యతిరేకత వస్తుందని, తాను మాత్రం ఎవరికీ అన్యాయం చేయట్లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తనను ప్రజలు రాష్ట్రానికి ముఖ్య మంత్రిని చేశారని.. ఇప్పుడిక ప్రజలకు చేయాల్సిందే పెండింగ్‌లో ఉందని చెప్పారు. ఈ దశలో ఎన్ని అడ్డంకులెదురైనా పూర్తి చేస్తానని అన్నారు. పెట్టుబడులు పెట్టాలని కంపెనీ, బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ పాలసీ కింద తీసుకుంటే తప్ప రాష్ట్రానికి పెట్టుబడులు రావన్నారు. 'మనం వెళ్లి ప్రభుత్వ విధానాలు ఏంటో వివరిస్తే వారు చర్చించుకుంటారు కదా. మన పాలసీ విని పూర్తి చేయడానికే నా విదేశీ పర్యటన. కలిసినోళ్లు అంతా పెడతారన్న గ్యారెంటీ లేదు. పెడతారన్నోళ్లం తా పెడతారనే గ్యారెంటీ లేదు. మన రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, మన దగ్గర ఉన్న మౌలిక సదుపాయాలు గురించి వివరించడానికే వెళ్లాం. ఢిల్లీలో ఉన్నవాళ్లకే హైదరాబాద్‌లో ఏం ఉందో తెలియదు. అమెరికాలో ఉన్న వాళ్లకి ఏం తెలుసు. ఇంకో రెండెళ్ల తర్వా తనైనా పెట్టుబడులు పెట్టాలంటే ఆలోచించుకుంటారు కదా.' అని అన్నారు. స్కిల్ యూనివర్సిటీ కంపెనీలకు కావాల్సిన నైపుణ్య శిక్షణను అందిస్తామన్నారు. ఇండియాలోనే బెస్ట్ పాలసీని తీసుకువస్తామని వెల్లడించారు.

### ఫ్రీ హ్యాండ్ ఇచ్చాం

అక్రమ కూల్చివేతలపై హైడ్రాకు పూర్తి స్వేచ్ఛనిచ్చామని సీఎం అన్నారు. అందులో పలు చట్టాలు లేవని%ో% పలువురు ఆరోపిస్తున్నారని, అలాంటి వాటిని ఆర్డినెన్స్ తెచ్చి తెస్తామని చెప్పారు. అంతేతప్ప హైడ్రా మ్యానేజ్‌మెంట్ చేయడం తన పని కాదన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని చెరువులు, కుంటలు, ఇతర భూముల పరిరక్షణ ప్రభుత్వ బాధ్యతని తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్స్‌ను అరికట్టడానికి టీజీన్యాబ్ సమర్థవంతంగా పనిచేస్తోందన్నారు.


### వర్గీకరణ అంశాన్ని మ్యానిఫెస్టోలోనే పెట్టాం



%వర్గీకరణపై పార్టీ అగ్ర నాయకులు చెప్పిందే తాను చేశానని, దానికే కట్టుబడి ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ అంశంపై రాజకీయంగా తనకు ఒక స్టాండ్ ఉందని అన్నారు. తాను సీఎం అవ్వగానే మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో సబ్ కమిటీ వేసి న్యాయపరంగా ముందుకెళ్లామన్నారు. సుప్రీం కోర్టులో ముగ్గురు సీనియర్లను పెట్టి రాష్ట్ర ప్రభుత్వం వాయిస్ వినిపించా మన్నారు. కానీ వర్గీకరణపై మంద కష్ణ మాదిగకు బిగ్ హగ్ ఇచ్చిన మోడీ%ో%. ఇప్పుడు ఏ క్లారిటీ ఇవ్వకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. నిజంగా బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే, ఉభయ సభల్లో బిల్లు పెట్టాలన్నారు. ఓబీసీపై రాహుల్ గాంధీ కోరారని, దానికి కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. ఎస్సీ వర్గీకరణ అనేది పొలిటికల్ రిజర్వేషన్ కాదని%ో% ఉద్యోగ, ప్రమోషన్‌లకు సంబంధించి రిజర్వేషన్ మాత్రమే అని గుర్తు చేశారు. రిజర్వేషన్‌లకు ఎంత మద్దతు ఉందో.. రిజర్వేషన్‌లు వద్దు అని అంతే వ్యతిరేకించే వారు ఉన్నారని అన్నారు.

## మంద కృష్ణ మాదిగను కలసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన నల్ల చంద్ర స్వామి

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి భువనగిరి జిల్లా



గత ముప్పై సంవత్సరాలుగా మాదిగ జాతీ, ఎస్సీ ఉపకులాల హక్కుల సాధన కోసం మాదిగ దండోరా (ఎమ్మార్పియస్ ) ఉద్యమాన్ని స్థాపించి అనేక కుల సంఘాలకు దిక్సూచిగా నిలిచి అనేక ఆత్మగౌరవ ఉద్యమాలు నిర్మించి గుండె జబ్బుల వికలాంగుల వృద్ధుల వితంతువుల అనాథల కోసం అనేక మానవీయ పోరాటాలు చేసినా గొప్ప మానవతావాది మాదిగ దండోర ఉద్యమ చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీం కోర్టు ద్వారా సాధించిన మాదిగల మహాత్ముడు మానవతావాది ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ను హైదరాబాదులోని వారి నివాసం వద్ద ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ ఈ సమాజంలో గత 30 సంవత్సరాలుగా దండోరా ఉద్యమానికి మద్దతు తెలిపి సహాయ సహకారాలు అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని ఎస్సీ లకు రిజర్వేషన్ ఫలాలు అందించుటలో మహనీయుడు డా,, బీఆర్ అంబేద్కర్ రిజర్వేషన్ నాణానికి ఒక వైపు నిలిస్తే మంద కృష్ణ మాదిగ రిజర్వేషన్ లను అందరికి పంచేలా పోరాడి వర్గీకరణ సాధించి రిజర్వేషన్ నాణానికి మరో వైపు చిరస్థాయి గా నిలిచి పోతాడని ఎస్సీ కులాల లో చిట్ట చివరి వారికి కూడా రిజర్వేషన్ ఫలాలు అందేదాక మంద కృష్ణ మాదిగ నాయకత్వం లో ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆత్మకూర్ (యం ) మండలం నుండి జిల్లా ప్రాతినిత్యం వహిస్తున్న ఎమ్మార్పియాస్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,యం యస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ లతో పాటు జిల్లా లోని యం యస్ పీ, ఎమ్మార్పియస్, యం యస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు,జిల్లా,రాష్ట్ర, జాతీయ నాయకులు దుబ్బ రామకృష్ణ మాదిగ, మంద శంకర్ మాదిగ, ఇటికల దేవేందర్ మాదిగ,బోయ లింగ స్వామి మాదిగ,సందేల శ్రీను మాదిగ, ఇటుకల దేవేందర్ మాదిగ,కొమ్మనా బాల్ నర్సింహ్మా మాదిగ, దుబ్బ దానయ్య మాదిగ,భూడిద జానీ మాదిగ,తంగెడపల్లి భిక్షపతి మాదిగ,కొల్లూరు హరీష్ మాదిగ, ఆకారపు లక్ష్మీ నారాయణ మాదిగ,మీసాల నర్సింహ్మా మాదిగ

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066